


పాఠకులు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఎడిటర్
కలం నిఘా


# కలం నిఘా

తెలుగు దినపత్రిక

WWW.KALAMNIGHA.COM

హైదరాబాద్ బుధవారం 1 జనవరి 2025

సంపుటి: 14, సంచిక: 273 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


రైల్వే టికెట్ల బుకింగ్‌లో

## ఇబ్బందులు

ఒకే నెలలో ఇది మూడవసారి 2





వికసిత భారత్‌ను

## సాధించుకుందాం

కొత్త సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా మోడీ

న్యూఢిల్లీ డిసెంబర్ 31(నిఘా న్యూస్): నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలను ఉద్దేశిస్తూ పోస్టు పెట్టారు. ఈ ..మిగతా 2లో



2

ఇస్రో ప్రయోగం

## విజయవంతం

హర్షం ప్రకటించిన చంద్రబాబు

నూతన సంవత్సరంలో...

# చిందేసిన ప్రపంచం

భారత్ కాలమానం ప్రకారం సాయంత్రం 4.30 గంటలకు కొత్త ఏడాదిని ప్రపంచం స్వాగతించింది



నేటి ఉదయం 10.30 గంటలకు న్యూయార్క్ కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతుంది

రష్యాలో నూతన సంవత్సర వేడుకలను రెండుసార్లు జరుపుకొంటారు

ఇక చరిత్రలోకి జారుకున్న 2024

కొత్త అడుగుల్లోకి ప్రవేశించిన ప్రపంచం

నూతన సంవత్సరంలోకి తొలిగా కిరిబాటి దీవులు

తరవాత క్రమంలో న్యూజిలాండ్ ప్రవేశం

న్యూఢిల్లీ డిసెంబర్ 31(నిఘా న్యూస్): ప్రపంచ దేశాలకు కొత్త అధినేతలను తీసుకొచ్చిన 2024 ఇక చరిత్రగా మిగలనుంది.అది అందించిన జ్ఞాపకాలను మదిలో పదిలం చేసుకొని కొత్త అడుగులు వేసిన ప్రపంచం. అయితే మనకంటే ముందే కొన్ని దేశాలు కొత్త ఏడాదిని ఆహ్వానించాయి. పసిఫిక్ మహా సముద్రంలోని కిరిబాటి దీవుల్లోని ప్రజలు అందరికంటే ముందే నూతన సంవత్సరాన్ని స్వాగతించారు. తర్వాత న్యూజిలాండ్‌కు చెందిన చాతమ్ ఐలాండ్స్ 2025లోకి ప్రవేశించింది. న్యూజిలాండ్ వాసులు కూడా 2025లోకి అడుగుపెట్టారు. భారత్‌లో కాలమానం ప్రకారం సాయంత్రం 4.30 గంటలకు ఆ దేశం కొత్త ఏడాదిని స్వాగతించింది. ఆనందోత్సాహాల ..మిగతా 2లో



## చేసింది చాలు ఇక ఆపండి

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టు వార్నింగ్

లేదంటే ఎలా డీల్ చేయాలో మాకు తెలుసని ఆగ్రహం

హైదరాబాద్ డిసెంబర్ 31 (నిఘా న్యూస్): హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పటి వరకు చేసింది చాలు, ఇక ఆపండంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. ఖాజాగూడా చెరువులో హైడ్రా కూల్చివేతలపై అంశంపై హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా వాదనలు విన్న న్యాయమూర్తి. హైడ్రా తీరుపై కన్నెర్ర జేశారు. కూల్చివేతలు చేపట్టిన ల్యాండ్ ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు ఎలా చెబుతున్నారని ప్రశ్నించింది న్యాయస్థానం. ఆధారాలు ఉన్నాయా అని హైడ్రాను నిలదీసింది. పిటిషనర్ వద్ద అన్ని డాక్యుమెంట్స్ ఉన్నాయి కదా అని హైడ్రాను ప్రశ్నించింది కోర్టు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధి తేల్చకుండా కూల్చివేతలు ఎలా చేపడతారని నిలదీసింది. కమిషనర్‌కు చెప్పి కూల్చివేతలు ఆపివేయాలని ఆదేశించారు న్యాయమూర్తి. లేదంటే తాము ఎలా డీల్ చేయాలో అలా డీల్ చేస్తామని తీవ్ర స్వరంతో హెచ్చరికలు జారీ చేశారు. ఇలాంటివి పునరావృతం అయితే కమిషనర్ రంగనాథ్‌పై సీరియస్ యాక్షన్ ..మిగతా 2లో

మణిపూర్ ప్రజలకు 2

## సీఎం క్షమాపణలు

జాతుల మధ్య వైరంతో మణిపూర్‌లో అల్లకల్లోల పరిస్థితులు

## కేటీఆర్‌ను ఎంజాయ్ చేయనీయండి

కేటీఆర్ గురించి 3, 4వ తేదీల్లో చూద్దామని కామెంట్స్

ఆంధ్ర పాలనలోనే నల్గొండకు న్యాయం జరిగింది

కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆసక్తికర వ్యంగ్య వ్యాఖ్యలు



2

## మాజీమంత్రి పేర్నికి బిగుస్తున్న ఉచ్చు

రేషన్ బియ్యం కేసులో ఏ6గా పేర్ని నానిపై కేసు

ఏ వన్‌గా పేర్ని నాని సతీమణి జయసుధ

మాజీ మంత్రి పేర్ని కీలక పరిణామం



2



కేరళ నర్సుకు క్షమాభిక్షను తిరస్కరించిన

## దేశాధ్యక్షుడు

యెమెన్ దేశంలో అక్కడి వ్యక్తిని హత్య చేసిన కేసులో దోషి 2



ఈ నెల నాలుగున

## మంత్రివర్గ సమావేశం

రైతు భరోసా, పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులపై చర్చ

యాదగిరిగుట్ట బోర్డు నియామకంపైనా చర్చకు అవకాశం

హైదరాబాద్ డిసెంబర్ 31(నిఘా న్యూస్): తెలంగాణరాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జనవరి నాలుగవ తేదీన జరగనుంది. రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తుల స్వీకరణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు సబ్సిడీ రేట్లతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేయాలన్న ప్రతిపాదనపై కేబినెట్ చర్చించనున్నట్లు సమాచారం. విద్యుత్ కమిషన్, ..మిగతా 2లో

తీర్పు ఇచ్చే వరకు...

# కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

ఫార్ములా-ఈ రేసు కేసులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ పై ముగిసిన విచారణ

మధ్యంతర అరెస్టు ఉత్తర్వులను పొడిగించిన హైకోర్టు



హైదరాబాద్ డిసెంబర్ 31(నిఘా న్యూస్): ఫార్ములా-ఈ రేసు వ్యవహారంపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ ముగిసింది. తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని ఆదేశిస్తూ.. మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై గత విచారణ సందర్భంగా .. ఈనెల 30 వరకు అరెస్టు చేయొద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కేటీఆర్‌పై ఏసీబీ నమోదు చేసిన కేసులో దర్యాప్తు కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. పది రోజుల్లో కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను ధర్మాసనం ఈనెల 27కి వాయిదా వేసింది. ఆ తర్వాత విచారణ 31కి ..మిగతా 2లో




2

ఏ ఇంట్లో కష్టమొచ్చినా...

## ప్రాణ స్నేహితుడిగా ఉంటాను

ప్రజల కష్టాల్లో భాగం పంచుకోవడానికే వచ్చాను

ప్రతి ఒక్కరికీ న్యాయంగా పనులు చేయించాలనే తపన

పల్నాడు జిల్లా యల్లమందలో పెన్షన్లు పంపిణీ చేసిన చంద్రబాబు

మణిపూర్ ప్రజలకు

## సీఎం క్షమాపణలు



జాతుల మధ్య వైరంతో మణిపూర్‌లో అల్లకల్లోల పరిస్థితులు 2

## ఒక్క ప్రాజెక్ట్‌నూ పూర్తి చేయని కేసీఆర్

ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు మిర్యాలగూడ ఏ ఈ సస్పెండ్

తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు వచ్చేలా ప్రణాళికలు

గత ప్రభుత్వంలో రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసిన కేసీఆర్

మండిపడ్డ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



2

# రైల్వే టికెట్ల బుకింగ్‌లో ఇబ్బందులు

## ఒకే నెలలో ఇది మూడవసారి

**న్యూఢిల్లీ డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజమ్ కార్పొరేషన్ వెబ్‌సైట్ మరోసారి డౌనయ్యింది. మంగళవారం ఉదయం ఆశ్చర్యకరంగా తత్కాల్ టికెట్ బుకింగ్ సమయంలోనే వెబ్‌సైట్ మొరాయించింది. దాంతో యూజర్లు తీవ్ర ఇబ్బందిపడ్డారు. ప్రస్తుతం వెబ్‌సైట్‌ను సరిదిద్దే పనులు కొనసాగుతున్నాయని, అందువల్ల కొంతసేపు టికెట్ బుకింగ్‌లు, కాన్సిలేషన్‌లు చేయడం వీలుపడదని ప్రకటించారు. కాగా, ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ డౌన్ అవడం ఈ నెలలో ఇదే తొలిసారి కాదు. ఇప్పటికే రెండు సార్లు ఈ సమస్య వచ్చింది. తాజాగా మూడోసారి సమస్య తలెత్తింది. డిసెంబర్ 26న ఏకంగా గంటన్నర పాటు బుకింగ్స్ నిలిచిపోయాయి. అంతకు ముందు డిసెంబర్ 9న కూడా వెబ్‌సైట్ రెండు గంటలపాటు సతాయించింది. ఇప్పుడు న్యూ ఇయర్ సందర్భంగా టూర్ ప్లాన్ చేసుకున్నవాళ్లు టికెట్ బుక్ చేసుకుందామంటే సమస్య తలెత్తింది. వెబ్‌సైట్ ట్రాకర్ డౌన్ డిటెక్టర్ ప్రకారం దాదాపు 47 శాతం మందికి వెబ్‌సైట్ యాక్సెస్ కాలేదు. 42 శాతం మందికి యాప్ ఓపెన్ కాలేదు. 10 శాతం మంది టికెట్ బుకింగ్ చేసుకోలేక పోయారు. ఉదయం 10 గంటల నుంచి యూజర్లు పలు సమస్యలు ఎదుర్కొన్నారు. దీనిపై రైల్వేశాఖ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. గతంలో రెండుసార్లు సైట్ డౌన్ అయినప్పుడు కూడా రైల్వే శాఖ ఎలాంటి స్పందన తెలుపలేదు. కాగా ఈ నెలలో మూడు సందర్భాల్లోనూ తత్కాల్ టికెట్లు ప్రారంభం కావడానికి సరిగ్గా 10 నిమిషాల ముందే ఉదయం 9.50 గంటలకు సైట్ డౌన్ కావడం గమనార్హం.

# కేటీఆర్‌ను ఎంజాయ్ చేయనీయండి

**హైదరాబాద్ డిసెంబర్ 31(నిఘా న్యూస్):** బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆసక్తికర వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ రెండు రోజులు ఎంజాయ్ చేయనివ్వండి అని అన్నారు. కొత్త సంవత్సరం రోజు కేటీఆర్‌ను బాధ పెట్టకండి అని చెప్పారు. న్యూ ఇయర్ రోజు ఎంజాయ్ చేయనీయాలని అన్నారు. కేటీఆర్ గురించి 3, 4 వ తేదీల్లో చూద్దామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. జలసౌధలో మంగళవారం నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నల్గొండ పార్లమెంటు పరిధిలోని నీటిపారుదల ప్రాజెక్టులపై సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. నల్గొండ ప్రజల దశాబ్దాల కల ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్ట్ అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే కాంట్రాక్టర్లు పనిచేయరని హెచ్చరించారు. కాంట్రాక్టర్ పని చేయకపోతే సంబంధిత మంత్రికి చెప్పాలన్నారు. దయచేసి అధికారులు కంటితుడుపు పనులు చేసే ప్రయత్నం చేయొద్దని వార్నింగ్ ఇచ్చారు. అధికారులు సీరియస్‌గా పని చేస్తే అనుకున్న సమయానికి ప్రాజెక్ట్ పూర్తి చేయొచ్చని చెప్పారు. నల్గొండను రాబోయే నాలుగేళ్లలో ఉభయ గోదావరి జిల్లాలను మించి సస్య శ్యామలం చేస్తామని అన్నారు. ఆంధ్ర పాలకులే నల్గొండకు న్యాయం చేశారని చెప్పారు. పదేళ్లు నల్గొండ జిల్లాకు బీఆర్‌ఎస్ అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. వేముల ప్రశాంత్ రెడ్డి ఫామ్ హౌస్‌కు, ప్రగతి భవన్‌కు మంత్రిగా పనిచేశారని విమర్శించారు. ఆయనకు రోడ్ల గురించి ఏం తెలుసు అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎద్దేవా చేశారు.

# వికసిత భారత్‌ను సాధించుకుందాం

మొదటి పేజీ తరువాయి...

ఏడాది భారత్ సాధించిన విజయాలను గురించి వివరిస్తూ ఓ వీడియోను షేర్ చేశారు. సమష్టిగా ప్రయత్నించి 2024లో అనేక విజయాలు అందుకున్నాం. 2025లో మరింత కష్టపడి పనిచేసి వికసిత్ భారత్ కలను సాకారం చేసుకుందాం అని మోదీ పేర్కొన్నారు. దీనితో పాటు ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలకు సంబంధించిన వీడియోను ఆయన పంచుకున్నారు. ఈ వీడియో ఒక ఏడాది కాలంలో సాధించిన పురోగతి, ఐక్యత, వికసిత్ భారత్ వైపు వేసిన అడుగులను గుర్తు చేస్తుందన్నారు.

# తీర్పు ఇచ్చే వరకు... కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

మొదటి పేజీ తరువాయి...

వాయిదా పడిరది. తాజాగా ఇరు వైపులా వాదనలు ముగియగా.. కేటీఆర్ పిటిషన్‌పై తీర్పును రిజర్వు చేసింది. తీర్పు ఇచ్చే వరకు అరెస్టు చేయొద్దని మధ్యంతర ఉత్తర్వులు పొడిగించింది. ఏసీబీ తరఫున అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా - ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగకముందే చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ - కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. అన్ని ఆధారాలు బయటపడతాయని ఏజీ తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుదారు దానకిశోర్ వాంగ్మూలం సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. నిందితులు అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా అని న్యాయస్థానం అడిగింది. ఇప్పటివరకు నిందితులు ఎలాంటి పిటిషన్లు దాఖలు చేయలేదని, ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని ఏజీ తెలిపారు. గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ధర్మాసనానికి ఏజీ తెలిపారు. దానకిశోర్ తరఫున సీనియర్ న్యాయవాది సీపీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పురపాలక శాఖ మంత్రి పర్యవేక్షణలోనే ఆ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. రేసింగ్‌కు సంబంధించిన చెల్లింపుల దస్త్రాన్ని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆమోదించారని కోర్టుకు తెలిపారు. రేసింగ్ వ్యవహారంలో అన్ని రకాల నిబంధనలను ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

# ఇస్రో ప్రయోగం విజయవంతం

## హర్షం ప్రకటించిన చంద్రబాబు

**అమరావతి డిసెంబర్ 31(నిఘా న్యూస్):** ఇస్రో ప్రయోగించిన పీఎస్‌ఎల్‌వి-సి 60 మిషన్ మరో మైలురాయిని చేరుకోవడం పట్ల ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. కక్ష్యలో స్పేస్ డాకింగ్ ప్రయోగం విజయవంతం అవడం ఆర్బిటాల్ డాకింగ్‌లో భారతదేశ సామర్థ్యాన్ని ప్రపంచానికి తెలియజేస్తోందన్నారు. ఇది మానవ సహిత అంతరిక్ష యానానికి, ఉపగ్రహాల మెయింటినెన్స్‌కు ఈ ప్రయోగం ఎంతో ఉపయోగంగా ఉంటుందని అన్నారు. ఈ మిషన్ సక్సెస్ కావడంతో చంద్రయాన్ 4, చంద్రుని నమూనాలతో తిరిగి రావడం, భారతీయ అంతరిక్ష స్టేషన్ వంటి లక్ష్యాలకు మరింత చేరువ చేసిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# నూతన సంవత్సరంలో చిందేసిన ప్రపంచం



మొదటి పేజీ తరువాయి...

మధ్య కివీస్ ప్రజలు నూతన సంవత్సరాన్ని ఆహ్వానించేందుకు సిద్ధమయ్యారు. ఆక్లాండ్ స్కై టవర్ వద్ద న్యూఇయర్ వేడుకలు అట్టహాసంగా మొదలు అయ్యాయి. ఆస్ట్రేలియాలో మనకంటే అయిదున్నర గంటల ముందు నూతన సంవత్సరం మొదలవుతుంది. ఇక సూర్యుడు ఉదయించే దేశంగా పేరున్న జపాన్ కూడా మూడున్నర గంటల ముందే 2025లోకి అడుగుపెడుతుంది. ఇదే సమయానికి దక్షిణ కొరియా, ఉత్తరకొరియా దేశాలు కూడా కొత్త ఏడాదిలోకి ప్రవేశిస్తాయి. భారత్ పొరుగు దేశాల్కెన భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ మనకంటే 30 నిమిషాల ముందు కొత్త సంవత్సరంలోకి వెళ్తాయి. సమోవాలో నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమైన ఎనిమిదిన్నర గంటలకు మనం 2025లోకి అడుగుపెడతాం. అదే సమయానికి భారత్‌తో పాటు శ్రీలంకలోనూ జనవరి ఒకటి వస్తుంది. ఇక మన తర్వాత సుమారు నాలుగున్నర గంటలకు అత్యధికంగా 43 దేశాలు ఒకేసారి కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతాయి. వాటిలో జర్మనీ, నార్వే, ఫ్రాన్స్, ఇటలీ లాంటి ఐరోపా దేశాలతో పాటు కాంగో, అంగోలా, కామెరూన్ లాంటి ఆఫ్రికా దేశాలు ఉన్నాయి. భారత్ తర్వాత అయిదున్నర గంటలకు ఇంగ్లండ్‌లో న్యూఇయర్ మొదలవుతుంది. మనకు జనవరి 1 ఉదయం 10.30 గంటలు అయినప్పుడు అమెరికాలోని న్యూయార్క్ కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతుంది. ఇక కొత్త సంవత్సరం ఆఖరుగా వచ్చే భూభాగాలు అమెరికా పరిధిలోని బేకర్, హొవార్డ్ దీవులు. అయితే ఇక్కడ జనావాసాలు లేకపోవడంతో అమెరికన్ సమోవాను చివరిదిగా పరిగణిస్తారు. రష్యాలో నూతన సంవత్సర వేడుకలను రెండుసార్లు జరుపుకొంటారు. ఆయా దేశాల క్యాలెండర్ల ప్రకారం అక్కడ న్యూఇయర్ వేడుకలు జరుగుతాయి.

## ఏ ఇంట్లో కష్టమొచ్చినా...

# ప్రాణ స్నేహితుడిగా ఉంటాను

**గుంటూరు డిసెంబర్ 31(నిఘా న్యూస్):** ప్రజల కష్టాల్లో భాగం పంచుకోవడానికే తాను ఇక్కడికి వచ్చానని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పనులు చేయాలనేదే తన తపన అని పేర్కొన్నారు. పల్నాడు జిల్లా యల్లమందలో చంద్రబాబు పర్యటించారు. లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. లబ్దిదారుల ఇళ్లకు స్వయంగా సీఎం వెళ్లి వారి కష్టాలను తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామ సభలో చంద్రబాబు ప్రసంగించారు. గత ఐదేళ్లు ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి. కనీసం నవ్వలేకపోయారు. ఇప్పుడు ఇంటింటికీ వచ్చి పింఛన్లు అందిస్తున్నాం. ఇంటి వద్ద కాకుండా ఆఫీస్‌లో ఇస్తే వెంటనే మెమో పంపిస్తా. ఫోన్లో జీపీఎస్ ద్వారా సమాచారం వస్తుంది. డ్రోన్లను కూడా సహాయ కార్యక్రమాల్లో వినియోగిస్తున్నాం. పేదవాళ్ల జీవితాల్లో వెలుగు చూడాలన్న ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఐదు కోట్ల మంది ప్రజల కోసమే నేను కష్టపడుతున్నా. ఏ ఇంట్లో కష్టమొచ్చినా వాళ్ల ఇంట్లో నేనొక ప్రాణ స్నేహితుడి గా ఉండి వాళ్లను కాపాడుకుంటాను. నేను ఏం చేసినా అందరికీ న్యాయం జరగాలనేదే నా ఆలోచన. నాకు హైకమాండ్ ఎవరూ లేరు. ఐదు కోట్ల మంది ప్రజలే నాకు హైకమాండ్ ' అని చంద్రబాబు అన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారిని ఎప్పటికీ మరిచిపోలేమని చంద్రబాబు అన్నారు. 90 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. పార్టీ సిద్ధాంతాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్పాలని.. కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సామాజిక భద్రతా పింఛన్లను ఒక రోజు ముందుగానే రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేపట్టారు. అందులో భాగంగా మంగళవారం ఉదయం పల్నాడు జిల్లా, నర్సరావుపేట మండలం యలమందల గ్రామంలో సీఎం చంద్రబాబు ఇంటింటికి వెళ్లి అర్హుల్కెన లబ్దిదారులకు ఫెన్షన్ పంపిణీ చేసారు. అనంతరం ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు.కాగా రాష్ట్రంలో మంగళవారం ఉదయం నుంచి ముమ్మరంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతోంది. 63,77,943 మందికి పింఛన్ల పంపిణీ కోసం రూ.2717 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. కొత్త సంవత్సరం నేపథ్యంలో 31వ తేదీనే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టింది. జనవరి 1కి ముందే పేదల ఇళ్లల్లో పింఛను డబ్బు ఉండాలని ఒక రోజు ముందుగానే పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టింది. మంగళవారం ఉదయం నుంచి ఇప్పటి



వరకు 85.45 శాతం మందికి పింఛన్ల పంపిణీ పూర్తి చేశారు. ఉదయం 10 గంటలకు సమయానికే 53,22,406 మందికి రూ.2256 కోట్లు పంపిణీ చేశారు. లబ్దిదారుల ఇళ్లను జీయో ట్యాగింగ్ చేసి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు పరిశీస్తున్నారు. ఇళ్ల వద్దే పింఛన్లు ఇస్తున్నారా లేదా అనే విషయాన్ని జీయో ట్యాగింగ్ ద్వారా గమనిస్తున్నారు. ప్రతి ఒక్కరికి ఇంటి వద్దనే పింఛన్లు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో జీయో ట్యాగింగ్ విధానాన్ని ప్రభుత్వం తీసుకువచ్చింది. కృష్ణా జిల్లా, గుడివాడ 11వ వార్డులో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. పలువురు లబ్దిదారులకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఫౌజ్ పింఛన్ల నగదునూ ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా వార్డులో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వీరీ కోసం వీరీ వెనిగండ్ల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాము నిర్వహించారు. ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు పాల్గొన్నారు. మంగళవారం తెల్లవారుజామున ఆరు గంటలకే పెన్షన్ లబ్దిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా పెన్షన్లు ఆయన అందజేశారు. న్యూ ఇయర్‌కు ఒకరోజు ముందుగానే ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందజేయడంతో పెన్షన్ దారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

# ఈ నెల నాలుగున మంత్రివర్గ సమావేశం

మొదటి పేజీ తరువాయి...

బీసీ డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికలపై చర్చించే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట దేవాలయానికి తితిదే తరహాలో ప్రత్యేక బోర్డు ఏర్పాటుపై మంత్రిమండలి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట ఆలయానికి 20 మందితో పాలక మండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నూతన టూరిజం పాలసీపై కేబినెట్ ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. కొత్త టూరిజం పాలసీపై ఇటీవల అసెంబ్లీలోనూ చర్చించారు. కొత్త ఏడాది కానుకగా తెలంగాణ ప్రభుత్వం పలు హామీల అమలుకు సంబంధించి నిర్ణయం తీసుకోనుంది. అందులో భాగంగా జనవరి 4న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. సెక్రటేరియట్ లో సాయంత్రం 4 గంటలకు ఈ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. కేబినెట్ సమావేశంలో కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, బీసీ రిజర్వేషన్ లపై డెడికేటెడ్ కమిషన్ నివేదిక, ఎస్సీ వర్గీకరణ, భూమిలేని నిరుపేదలకు రూ.12 వేల సాయం మొదల్కెన అంశాలపై చర్చించనున్నారు. ఇప్పటికే రైతు భరోసా, భూ భారతి, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అసెంబ్లీలో చర్చించిన విషయం తెలిసిందే. సంక్రాతి కానుకగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. అందులో భాగంగా ఇటీవల ఉపముఖ్యంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన సబ్ కేబినెట్ భేటీ జరిగింది. కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, భూ భారతి, నిరుపేదలకు 12 వేల ఆర్థిక సాయం తదితర అంశాలపై ఉపసంఘం సమావేశంలో చర్చించారు. మంత్రి వర్గ ఉపసంఘంలో చర్చించిన అంశాలను కేబినెట్ కు సిఫారసు చేసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. సబ్ కేబినెట్ లో చర్చించిన అంశాలను అభిప్రాయాలను జనవరి 4న జరగబోయే కేబినెట్ పరిగణనలోకి తీసుకోనుంది. ఉపసంఘం సిఫారసుల ఆదారంగా చర్చించి ఈ అంశాలపై నిర్ణయం తీసుకోనున్నారు. కొత్త సంవత్సరం, సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రజలకు శుభవార్త చెప్పేందుకు మరికొన్ని పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ మొదలుపెట్టింది. జనవరి నాలుగున రాష్ట్ర ప్రజలకు దీనిపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన జారీ చేయనుంది.

# మాజీమంత్రి పేర్నికి బిగుస్తున్న ఉచ్చు

**మచిలీపట్నం డిసెంబర్ 31(నిఘా న్యూస్):** రేషన్ బియ్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది.రేషన్ బియ్యం మాయం వ్యవహారంలో వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై కేసు నమోద్కెంది. ఆయన్ను ఏ6గా చేరుస్తూ మచిలీపట్నం తాలూకా పీఎస్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు. పేర్ని నాని ఆదేశాల మేరకే లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. కేసు నమోద్కెన నేపథ్యంలో ఆయన పరారీలో ఉన్నారు. త్వరలోనే పోలీసులు అరెస్ట్ చేసే అవకాశముంది. రేషన్ బియ్యం కుంభకోణంలో పేర్నినాని చుట్టు ఉచ్చు బిగిస్తోంది. బియ్యం మాయం కేసులో ప్రధాన సూత్రధారిగా నాని ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కాగా ఏపీ హైకోర్టులో పేర్ని నాని ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. లంచ్ మోషన్ వేశారు. మచిలీపట్నంలో రేషన్ బియ్యం మాయం కేసులో పోలీసులు పేర్నినానిని ఏ6 గా కేసు నమోదు చేశారు. విషయం తెలుసుకున్న ఆయన ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై కోర్టులో వాదనలు జరుగుతున్నాయి. మరోవైపు రేషన్ బియ్యం మాయం కేసులో ఇప్పటికే నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారికి మచిలీపట్నంలోని స్పెషల్ మొబైల్ జడ్జి 12 రోజుల రిమాండ్ విధించారు. దీంతో నిందితులను మచిలీపట్నం సబ్‌జైలుకు తరలించారు. ఈ కేసులో పేర్ని నాని సతీమణి జయసుధను ఏ1గా పోలీసులు పేర్కొన్నారు. ఆమెకు న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఇప్పటికే అరెస్టయిన నలుగురు నిందితుల్లో గోదాము మేనేజర్ మానస్ తేజ, పౌరసరఫరాల శాఖ అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి, రైస్ మిల్లు యజమాని బొర్రా ఆంజనేయులు, లారీ డ్రైవర్ బోట్ల మంగరాజు ఉన్నారు. వైకాపా హయాంలో జయసుధ పేరిట గోదామును పేర్ని నాని నిర్మించారు. దాన్ని పౌరసరఫరాల శాఖకు అద్దెకు ఇచ్చారు. ఇటీవల ఆ గిడ్డంగిని అధికారులు తనిఖీ చేశారు. ఈ క్రమంలో బియ్యం నిల్వల్లో వ్యత్యాసాన్ని గుర్తించారు. పెద్ద ఎత్తున పీడీఎస్ బియ్యం మాయమైనట్లు తేల్చారు. గోదాము మేనేజర్ మానస్‌తేజ, పౌరసరఫరాల అధికారి కోటిరెడ్డి మిగిలిన ఇద్దరి బ్యాంకు ఖాతాల లావాదేవీల్లో సుమారు 25 లక్షల నుంచి 30 లక్షల మేర లావాదేవీలు జరిగాయని పోలీసులు గుర్తించినట్లు సమాచారం. వీటి ఆధారంగానే మిగిలిన నిందితులను గుర్తించినట్లు తెలుస్తోంది. మరోవైపు పేర్ని నాని కుటుంబంలోని పలువురి ఖాతాలకు కూడా మానస్‌తేజ ఖాతా నుంచి డబ్బు లావాదేవీలు జరిగాయని ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. కేసు విచారణలో భాగంగా సివిల్ సప్లయిస్ అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డిని సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే గోడౌన్ మేనేజర్ మానస తేజాను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో కోటిరెడ్డి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే బియ్యం మాయం అయినట్లు తనపై అనుమానం రాకుండా ముందుగానే కోటిరెడ్డి ఫిర్యాదు చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా రేషన్ బియ్యం మాయం కేసులో మాజీ మంత్రి



పేర్ని నాని సతీమణి పేర్ని జయసుధకు కోర్టు ముందస్తు బెయిలు మంజూరు చేసింది. సోమవారం కృష్ణాజిల్లా కోర్టు ఆమెకు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ కేసులో పోలీస్ విచారణకు సహకరించాలంటూ పేర్ని జయసుధకు జిల్లా కోర్టు న్యాయమూర్తి ఆదేశించారు. ఈ మేరకు న్యాయమూర్తి జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. బందరు మండలం పోట్లపాలెంలో సవిరీపంలో పేర్ని నాని తన భార్య జయసుధ పేరు విరీద, బఫర్ గోడౌన్ నిర్మించారు. అయితే వార్షిక తనిఖీల్లో భాగంగా ఇటీవల ఆ గోడౌన్లలో పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు తనిఖీలు చేపట్టారు. అయితే గోడౌన్‌లో ఉన్న బియ్యం నిల్వకు అధికారిక పత్రాల్లో ఉన్న నిల్వలకు భారీ వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. ఆ క్రమంలో దీనిపై మాజీ మంత్రి పేర్ని నాని భార్యను వివరణ కోరారు. వే బ్రిడ్జ్ సరిగ్గా పని చేయడం లేదంటూ తొలుత పేర్ని నాని వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. దీంతో పేర్ని జయసుధకు ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. దాంతో బియ్యం షార్టేజ్‌కు సంబంధించి 1.79 కోట్ల డీడీని ప్రభుత్వానికి ఆమె చెల్లించారు. మరోవైపు ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. అందులోభాగంగా గోడౌన్‌లో మొత్తం 378 మెట్రిక్ టన్నుల బియ్యం షార్టేజ్ వచ్చినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో అదనంగా మరో రూ. 1.67 కోట్లు చెల్లించాలంటూ పేర్ని జయసుధకు జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ సోమవారం నోటీసులు జారీ చేశారు. ఈ వ్యవహారంపై పేర్ని కుటుంబం ఎలా స్పందిస్తుందనే చర్చ జిల్లాలో వాడి వేడిగా నడుస్తోంది. వార్షిక తనిఖీల్లో పేర్ని నాని సతీమణికి సంబంధించిన గోడౌన్లలో రేషన్ బియ్యం మాయం కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అంతేకాదు. ఈ బియ్యం మాయం కేసులో తమ తప్పు ఒప్పుకున్నట్లుగా ప్రభుత్వానికి కోట్లాది రూపాయిలు సైతం చెల్లించడం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మరింది. అలాగే ఈ వ్యవహారంపై తీవ్ర చర్చ సాగుతోన్న సమయంలో మాజీ మంత్రి పేర్ని నాని సరైన రీతిలో స్పందించక పోవడం పట్ల విమర్శలు సైతం వెల్లువెత్తాయి.

# ఒక్క ప్రాజెక్ట్‌నూ పూర్తి చేయని కేసీఆర్



**హైదరాబాద్ డిసెంబర్ 31(నిఘా న్యూస్):** కేసీఆర్ హయాంలో ఒక్క ప్రాజెక్టు పూర్తిగా నిర్మాణం చేయలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. గత ప్రభుత్వంలో రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి నామమాత్రం ఆయకట్టు మాత్రమే చేశారని చెప్పారు. ప్రాజెక్టులపై ఆయన జలసౌధలో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలమూరు రూ.27వేలు, సీతారామ ప్రాజెక్టు రూ.8వేలు ఖర్చు చేసి ఒక్క ఎకరా ఆయకట్టు కూడా ఇవ్వ లేదన్నారు. 800 టీఎంసీల తెలంగాణకు 299 టీఎంసీ, ఆంధ్రాకు 519 టీఎంసీ గతంలో ఒప్పుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 500 టీఎంసీ నీళ్ల కోసం సర్కార్ ట్ చేస్తోందని చెప్పారు. సమక్క సారలమ్మ 44 టీఎంసీలు త్వరలోనే క్లియర్ కాబోతున్నాయన్నారు.. రాబోయే ఐదేళ్లలో రికార్డు స్థాయిలో కొత్త ఆయకట్టు తేవాలని ముందుకు వెళ్తున్నామని చెప్పారు. 18వందల లష్కర్లను ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియమిం చబో తున్నామని తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు వచ్చేలా ప్రణాళికలు చేస్తున్నామన్నారు.ఇరిగేషన్ శాఖలో పదోన్నతులు వచ్చే పది నెలల్లో పూర్తి చేస్తామన్నారు. అధికారులు బాధ్యతగా ఉండకపోతే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు మిర్యాలగూడ ఏఈనీ సస్పెండ్ చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# మణిపూర్ ప్రజలకు సీఎం క్షమాపణలు

**ఇంఫాల్ డిసెంబర్ 31(నిఘా న్యూస్):** ఈ ఏడాది అంతా ఎంతో కష్టంగా గడిచిపోయింది. చాలామంది తమ కుటుంబాలను కోల్పోయారు. మరికొందరు వారి ఇళ్లను వదిలి వెళ్లాల్సి వచ్చింది. 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ పరిస్థితిపై చింతిస్తున్నాను అని మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్. బీరేన్ సింగ్ ప్రజలను క్షమాపణలు కోరారు. గత మే నుంచి నేటి వరకు రాష్ట్రంలోని పరిణామాల విషయంలో ప్రజలను క్షమాపణలు కోరుతున్నా' అని సీఎం వీరీడియా ఎదుట పేర్కొన్నారు. జాతుల మధ్య వైరంతో మణిపుర్‌లో అల్లకల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలోని ఉద్రిక్త పరిస్థితులపై ముఖ్యమంత్రి ఎన్. బీరేన్ సింగ్ మరోసారి స్పందించారు. ఈ ఏడాదంతా దురదృష్టకరంగా గడిచిందని, అందుకు రాష్ట్ర ప్రజలను క్షమాపణలు కోరారు. 'రాష్ట్రంలో 12 వేలకు పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. 625 మంది నిందితులు అరెస్టయ్యారు. 5,600 ఆయుధాలు, 35 వేల మందుగుండు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గత మూడు, నాలుగు నెలలుగా రాష్ట్రంలో శాంతి నెలకొనడాన్ని చూస్తూనే ఉన్నాం. మణిపుర్ క్షేమం కోసం తగిన భద్రతా సిబ్బందిని కేంద్ర ప్రభుత్వం పంపింది. అంతేకాకుండా నిర్వాసితుల కోసం నిధులను సమకూర్చింది. త్వరలో గృహా నిర్మాణాలు చేపడతాం. వచ్చే ఏడాది నుంచి శాంతి స్థాపన జరుగుతుందని ఆశిస్తున్నా' అని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని కమ్యూనిటీ ప్రజలకు ఒక్క విషయాన్ని చెప్పాలనుకుంటున్నా. ఇప్పటివరకు మణిపుర్‌లో జరిగిన తప్పిదాలను క్షమించి, చేదు జ్ఞాపకాలను మర్చిపోదాం. రాష్ట్ర అభివృద్ధి కోసం కొత్తగా మన జీవితాలను ప్రారంభిద్దాం. అన్ని జాతుల వారు కలిసికట్టుగా జీవించాలని విజ్ఞప్తి చేస్తున్నా' అని సీఎం పేర్కొ?న్నారు. కాగా.. గతేడాది మే నెలలో మణిపుర్‌లోని కుకీ, మైతేయి తెగల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఇందులో ఇప్పటి వరకు 225 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో చాలా మంది ఇప్పటికీ సహాయ కేంద్రాలలో తలదాచుకుంటున్నారు. ఈ క్రమంలోనే స్పందించిన బీరేన్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# చేసింది చాలు ఇక ఆపండి


మొదటి పేజీ తరువాయి...

తీసుకోవాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు న్యాయమూర్తి. ఇదే సమయంలో పిటిషనర్‌కు కూడా కీలక ఆదేశాలిచ్చింది హైకోర్టు ధర్మాసనం. పిటిషనర్ కూడా జీహెచ్‌ఎంసీ పర్మిషన్ లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేయకూడదన్నారు. పిటిషనర్ వేసిన తాత్కాలిక ఫెన్సింగ్ కూడా 24 గంటల్లో పిటిషనరే తొలగించాలని హైకోర్టు ధర్మాసనం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

## కేరళ నర్సుకు క్షమా భిక్షను

# తిరస్కరించిన దేశాధ్యక్షుడు

**న్యూఢిల్లీ డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** యెమెన్ దేశంలో అక్కడి వ్యక్తిని హత్య చేసిన కేసులో దోషిగా తేలి ఉరిశిక్ష పడిన భారతీయ నర్సు నిమిషా ప్రియకు ఆ దేశ అధ్యక్షుడి కరుణ దక్కలేదు. ఆమె పెట్టుకున్న క్షమాభిక్ష పిటిషన్‌ను యెమెన్ అధ్యక్షుడు రషద్ అల్-అలిమి తిరస్కరించారు. దాంతో ఆమెకు మరణశిక్షకు అధ్యక్షుడి ఆమోదం లభించినట్లయ్యింది. అయితే నర్సు మరణిశిక్షకు ఆమోదం తెలిపిన అధ్యక్షుడు. ఆ శిక్ష అమలుకు మాత్రం నెల రోజుల గడవు ఇచ్చారు. నిమిషా ప్రియ 2017లో తలాల్ అబ్దో మహదీ అనే యెమెన్ పౌరుడి నుంచి తన పాస్‌పోర్ట్‌ను తీసుకునే క్రమంలో అతడికి మత్తుమందు ఇంజెక్ట్ చేసి హతమార్చినట్లు కేసు నమోద్కెంది. అనంతరం పోలీసుల విచారణలో ఆమె హత్యకు పాల్పడినట్లు నిర్ధారణ అయ్యింది. దాంతో ట్రయల్ కోర్టు 2018లో నిమిషాకు ఉరిశిక్ష విధించింది. దానిపై నర్సు నిమిషా సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది. కానీ, సుప్రీంకోర్టు కింది కోర్టు తీర్పునే సమర్థించింది. దాంతో నిమిషా ప్రియ యెమెన్ అధ్యక్షుడిని క్షమాభిక్ష కోరింది. తాజాగా యెమెన్ అధ్యక్షుడు ఆమె క్షమాభిక్ష పిటిషన్‌ను తిరస్కరించారు. అయితే ఉరిశిక్ష అమలుకు నెల రోజుల సమయం ఇచ్చారు. ఈ పరిణామాలపై కేంద్ర విదేశాంగ శాఖ స్పందించింది. యెమెన్‌లో నిమిషా ప్రియా మరణశిక్ష అంశం తమ దృష్టికి వచ్చిందని తెలిపింది. శిక్ష నుంచి ప్రియను బయట పడేయటానికి ఆమె కుటుంబం చేస్తున్న ప్రయత్నాలు, పడుతున్న ఆవేదనను తాము అర్థం చేసుకున్నామని పేర్కొంది. ఈ విషయంలో భారత ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తెలిపారు. నిమిషా ప్రియను ఉరిశిక్ష నుంచి తప్పించడానికి ఆమె కుటుంబసభ్యులు ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో యెమెన్ అధ్యక్షుడు ఆమె క్షమాభిక్షను తిరస్కరిండం దిగ్భ్రాంతికి గురిచేసిందని జైశ్వాల్ పేర్కొన్నారు.



ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డిని రామంతాపూర్ కురుమ సంఘం నేతలు కలిశారు. రామంతాపూర్ కురుమ సంఘం, బీరప్ప దేవాలయ కమిటీ, ఎల్లమ్మ దేవాలయ కమిటీ, రామంతాపూర్ కురుమ యూత్ నూతన కమిటీల నియామకం ఇటీవల జరిగింది. ఈ కార్యక్రమంలో రావుల జంగయ్య రేవు కృష్ణయ్య శగా శ్రీధర్ బండ అంజయ్య శగా శ్రీనివాస్ శగా రవీందర్ కవిడే శ్రీశైలం బాలం బిక్షపతి, రేవు పరంధామ, రేవు బీరప్ప, కంకల్ల వెంకటేష్, కవిడే యాదయ్య, శ్రీధర్ బాలం శ్రీనివాస్ రావుల మహేష్ పాల్గొన్నారు.

*–ఉప్పల్, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):*

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**ఉప్పల్, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గం ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మంగళవారం ఉప్పల్ లోని నివాసంలో ఆవిష్కరించారు. ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ రూపోందించారు. నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏ ఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కాశెట్టి ప్రసాద్ అజీజ్ లింగం సుంకు శ్రీకాంత్ రెడ్డి భూపాల్ రెడ్డి, మామిడి శ్రీనివాస్ అనిల్, పశ, చందు పాల్గొన్నారు.

## జిల్లా జూనియర్ క్రికెట్ బాలుర విజేత ఎస్వీఆర్ కాలేజ్



**నంద్యాల, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** స్పోర్ట్స్ లీగ్ క్రికెట్ జూనియర్ బాలుర విభాగంలో నంద్యాల పట్టణంలోని ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాల బాలుర జట్టు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ దినేష్ క్రీడాకారులను అభినందించారు. తమ విద్యాసంస్థ చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు కిరణ్ కుమార్ ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామసుబ్బారెడ్డి ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి పై దాడి చేసిన స్వాములు

### కేసు నమోదు చేయాలని


### దళిత బహుజన ఫ్రంట్ డిమాండ్

### డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్



**హనుమకొండ, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** దళిత ప్రధానొపాధ్యాయుడిపై దాడి చేసిన అయ్యప్ప స్వాముల పై చర్యలు తీసుకొవాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న రాములు పాఠాలు బొధిస్తున్న సందర్భంలో తొమ్మిదవ తరగతి చదువుతున్న అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థికి కాలు తాకిన దనే సాకుతో అయ్యప్ప స్వాములు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుడిపై దాడి చేసి పిల్లవాడి కాళ్ళు మొక్కించడం హేయమైన చర్య అన్నారు. అయ్యప్ప స్వాముల ముసుగులో పథకం ప్రకారం దాడి చెసిన వారి పై పోలీసులు కేసులు నమోదు చేయాలని రాజేందర్ డిమాండ్ చేశారు.

## నేడు గాంధీ విగ్రహం పునః ప్రతిష్ఠ



**ఉప్పల్, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** ఉప్పల్ భారత యువజన సంఘం ఆధ్వర్యంలో బుధ వారం మహాత్మా గాంధీ కాంస్య విగ్రహం పునర్ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భారత యువజన సంఘం అధ్యక్షులు బజారు అర్జున్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత రెడ్డి విచ్చేస్తారని పేర్కొన్నారు.

# ఘనంగా తలారి వెంకటేశ్వరరావు వర్ధంతి

### మరణించినా ప్రజల హృదయాల్లో నిలిచి ఉండేది కమ్యూనిస్టులే: సిపిఐ



**మధిర, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అజరామరమైన పోరాటాలు సాగించి అమరులైన కమ్యూనిస్టులు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉంటారని సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు,చావా మురళీకృష్ణ, రైతు సంఘం మండల అధ్యక్షులు పంగ శేషగిరిరావు అన్నారు. మంగళవారం మండల పరిధి దెందుకూరు గ్రామంలో అమరజీవి కామ్రేడ్ తలారి వెంకటేశ్వరరావు 12 వర్ధంతిని ఆయన స్మారక స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా స్మారక స్థూపం వద్ద పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు జెండాను ఆవిష్కరించారు. అనంతరం శిలివేరు శ్రీనివాసరావు ఆధక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ స్వతంత్ర పోరాటం నుంచి పురుడు పోసుకున్న సిపిఐ పెత్తందారుల కబంధహస్తాల్లో నలుగుతూ పెట్టుబడిదారుల కుట్రలకు బలవుతున్న నిర్భాగ్యుల వెంట ఎప్పుడు ఎర్రజెండా ఉంటుందని కార్మిక శ్రామిక హక్కుల సాధన కోసం నిరంతరం పని చేస్తూ 100 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో కమ్యూనిస్టు పార్టీ చాలామంది యోధుల్ని కోల్పోవడం దురదృష్టకరమని అందులో తలారి వెంకటేశ్వరరావు ఒకరని ఆవేదన వ్యక్తం చేశారు. తలారి వెంకటేశ్వరరావు మధిర మండలం దెందుకూరు గ్రామంలో జన్మించి మొదటి నుండి ఆయన తుది శ్వాస వరకు కమ్యూనిస్టుగానే జీవించారని ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో పేదలకు ఇళ్ల స్థలాల కోసం వెంకటేశ్వరరావు చేసిన కృషి మరవలేనిది అన్నారు. తలారి మహబూబాద్ జిల్లా సహాయ కార్యదర్శిగా పనిచేస్తూ రోజుల్లో ఆయనతో కలిసి అనేక రాష్ట్రస్థాయి ఉద్యమాల్లో పాల్గొన్నామని పేదల కోసం ఖమ్మం మహబూబాద్ జిల్లాలో వెంకటేశ్వరరావు చేసిన కృషి అజరామరమైంది అని కొనియాడారు. ఆయన సేవలకు గుర్తుగా మహబూబాద్ లో తలారి వెంకటేశ్వరరావు నగర్ గా ఆయన పేరు పెట్టడం అభినందనీయమన్నారు. వారి వారసులుగా ప్రతి కమ్యూనిస్టు కార్యకర్తలు పోరాటానికి సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. తలారి 12వ వర్ధంతి సందర్భంగా వారు తలారి స్మారక స్థూపం వద్ద ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మధిర పట్టణ సహకార కార్యదర్శి మంగళగిరి రామాంజనేయం, తలారి రమేష్, అన్నవరపు సత్యనారాయణ, జల్లా బ్రహ్మం, రంగు నాగ కృష్ణ, బుల్లి రావు, నరసింహారావు, తలారి ఏడుకొండలు, తలారి వెంకటేశ్వర్లు(రైల్వే)తలారి నాగేంద్రమ్మ, తలారి దయామని, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ బి కాలనీలో యునైటెడ్ క్రిస్మస్ వేడుకలు

### కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్



**మౌలాలి, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ హెచ్ బీ కాలనీ ఫేజ్-1 గ్రౌండ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున యునైటెడ్ క్రిస్మస్ వేడుకలు స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నిర్వహించారు. అనంతరం హౌసింగ్ బోర్డు పాస్టర్స్ ఫెలోషిప్ పాస్టర్ లతో కలిసి కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర గత ప్రభుత్వం అన్ని మతాల పండుగలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వమే ముందుండి అధికారికంగా పండగలు నిర్వహించిందని, అదే క్రమంలో ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆ సాంప్రదాయన్ని కొనసాగించడం మత సామరస్యానికి నిదర్శనమని అన్నారు. ఇక ముందు ఆ యేసు ప్రభు మనందరిని కరుణించి ఎలాంటి ఆపద రాకుండా, అందరూ సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని కోరారు. ముఖ్య ప్రసంగీకులు పాస్టర్ పవన్ కుమార్ వేమూరి, బిషప్ రెవరెండ్ డాక్టర్ జేకరయ్య, బిషప్ రెవరెండ్ డాక్టర్ దేవదానం, రఘుయెల్ రాబర్ట్ డివిజన్ చర్చిల పాస్టర్లు విచ్చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, స్థానిక కాలనీల నాయకులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి బీజేపీ అధ్యక్షులుగా హరీష్ రెడ్డి



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణ పార్టీ సర్వసభ్య సమావేశమును పట్టణ నాయకులు గరికపాటి రమేష్ బాబు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులుగా రాఘవ నాయుడు కుప్పం హరీష్ రెడ్డిని పట్టణ నేతలు, కార్యకర్తలు, బూత్ కమిటీల అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. దానికి ముందు అధ్యక్షునిగా సొట్ట సుకుమార్ ప్రతిపాదించగా, చిలక రంగయ్య, మరియు పిల్లారి బత్తినయ్య హరీష్ రెడ్డిని అధ్యక్షులుగా బలపరిచారు. తదుపరి పట్టణ ఎన్నికల అధికారి మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి పట్టణ సమావేశానికి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీల అధ్యక్షులతో కలిపి సుమారుగా 120 మంది కార్యకర్తల, నేతల ఏకాభిప్రాయ సేకరణతో పట్టణ పార్టీ అధ్యక్షులుగా రాఘనాయుడు కుప్పం హరీష్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దానికి ముందే పాత మండల పార్టీ కమిటీని పూర్తిగా రద్దు చేస్తూ, కొత్త కమిటీ అధ్యక్షులుగా కార్యకలాపాలు ఈ రోజు నుంచి పరిగణలోకి వస్తుందని సభ తీర్మానించడం జరిగిందని ఎన్నికల అధికారి సుబ్రమణ్యం రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కో-కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర సభ్యులు కండ్రిగ ఉమ, గరికపాటి రమేష్ బాబు, మహిళా మోర్చా చాగనం శైలజ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, ప్రజ్ఞాశ్రీ, రామ్ ఉమా సింగ్, ఓబీసీ సభ్యులు ఎస్వీ రమణ, నూతన అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి, చిలక రంగయ్య, జీవి అమర్నాథ్, కోనేటి అయ్యప్ప, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, సజ్జలు హరీష్, జ్ఞానగారి పోలయ్య, లింగాబత్తిన గోపాల్, గదిపాకుల యాతీష్, భరత నాయుడు, కటికం చెందు, శివా రెడ్డి, హరి, కనపర్తి రవి తేజ, నాని, సిద్ధూ, సుబ్బు, పవన్, కామి వెంకట్రాయులు, కోలా మురళీ, ఇత్తడి మహేష్, ఇత్తడి కిరణ్, ప్రదీప్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా వాహన తనిఖీలు

### హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి: ట్రాఫిక్ సీఐ నాగరాజు



**శ్రీకాకుళం, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఇప్పటికే అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని దీన్ని తప్పకుండా పాటించాలని లేదంటే కేసులు నమోదు చేస్తామని శ్రీకాకుళం ట్రాఫిక్ సీఐ నాగరాజు అన్నారు. మంగళవారం శ్రీకాకుళం పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద పలు వాహనాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్లపై ప్రయాణించేటప్పుడు ఖచ్చితంగా లైసెన్స్ కలిగి ఉండాలని ట్రిపుల్ రైడ్ చేయకూడదని, విద్యార్థి దశ నుంచి అవగాహన సదస్సులు ప్రతి కూడల్లు వద్ద తనిఖీలు ముమ్మరం చేశామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా హెల్మెట్ ధరించక పోవడంతో మృత్యువాత పడుతున్నారని అందువల్ల హెల్మెట్ ధరిస్తే ప్రాణాపాయ పరిస్థితి నుంచి కొంత ఎదిరించగలమని అందువల్ల ప్రజలు దీనిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎటువంటి పరిస్థితుల్లోనైనా హెల్మెట్ వాడకం పూర్తిస్థాయిలో జరిపించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వాహనదారులు పోలీసులకు సహకరించాలని అన్ని లైసెన్సులతో వాహనాలు నడపాలని సూచించారు. హెడ్ కానిస్టేబుల్ పున్నయ్య, కానిస్టేబుల్ దుర్గారావు సిబ్బంది పాల్గొన్నారు.

# మతాల కతీతమైనది జ్ఞాన సముపార్జన



### మాసాపేట గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో టీటీడీ ధార్మిక కార్యక్రమాలు

**కర్నూలు, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** జ్ఞానమంటే మతాలకు అతీతమైనదని, అది సార్వజనీనమైనదని, సమస్త భూతకోటికి శ్రేయస్సును కలిగించి, అందరినీ కలిపి ఉంచేదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, మిడుతూరు మండలం, మాసాపేట గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాల ప్రారంభం సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. తదనంతరం తెలుగు పండితులు గరుడాద్రి వనజ కుమారి శ్రీమద్రామాయణంపై చేసిన ఉపన్యాసం భక్తులను విశేషంగా ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో మిడుతూరు జెడ్పీటీసీ సభ్యులు పర్వతరెడ్డి యుగంధర్ రెడ్డి, గ్రామ పెద్దలు వంగూరు రఘునాథ రెడ్డి, కాల్వ రాధాకృష్ణ, పర్వత రెడ్డి శేఖర్ రెడ్డి, పరమేశ్వర రెడ్డి, ప్రతాప్ రెడ్డి, అమరనాథ్ రెడ్డి, చంద్రారెడ్డి, పి.జనార్ధన రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కమతం జ్యోతి, సాయి వరరత్నంతో పాటు స్థానిక భజన మండలి సభ్యులు, సత్సంగ సభ్యులు పాల్గొన్నారు.

## రామంతపూర్ రాజేంద్రనగర్ లో జోరుగా దొంగతనాలు

### ఉప్పల్ సిఐ కి ఫిర్యాదు చేసిన కాలనీవాసులు



**ఉప్పల్, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ లో గత కొన్ని రోజులుగా తరచూ దొంగతనాలు జరుగుతుండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. మంగళవారం కాలనీవాసులు ఉప్పల్ సిఐ ఎలక్షన్ రెడ్డి ని కలిసి ఈ మేరకు తరచూ జరుగుతున్న దొంగతనాలపై ఫిర్యాదు చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు అర్థరాత్రి తర్వాత ఇండ్లలో చొరబడి దొరికినంత దోచుకుని వెళుతున్నారని, సోమవారం తెల్లవారు జామున, వేముల తిరుపతయ్య అనే వ్యక్తి ఇంట్లోకి చొరబడి వాటర్ ట్యాంక్ పై ఉన్న ఎలక్ట్రిక్ మోటార్ దొంగిలించడం జరిగిందని, ఇతర సామాన్లు కూడా పోయాయని, కాలనీలో ఇంటి ముందు పార్కింగ్ చేసిన బైకులలో పెట్రోలు దొంగిలిస్తున్నారని, అలాగే అర్ధరాత్రి రోడ్లపై నిలబడి న్యూసెన్సు చేస్తున్నారని కాలనీవాసులు సిఐకి వివరించారు. కాలనీలో పెట్రోలింగ్ పెంచాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. రాజేంద్రనగర్ కాలనీవాసులు మహిళలు, సావిత్రి, పద్మ, గౌరీ సుశీలమ్మ, వేముల తిరుపతయ్య, వెంకటేశ్వర్లు, రాజేష్, ఈశ్వరరావు, రాజేష్ భాస్కర్ తదితరులు పాల్గొని సీఐకి ఫిర్యాదు చేశారు.

## యంనంపేట్ రైల్వే వంతెనపై.. రోడ్డు వేయాలని మంత్రికి వినతి



**ఘట్ కేసర్, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** యంనంపేట రైల్వే వంతెన పై రోడ్డు వెయ్యాలని రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మంత్రితో మాట్లాడుతూ పోచారం మున్సిపాలిటీ పరిధిలోని యంనంపేట గ్రామంలో ఉన్న రైల్వే వంతెనను, 2007 సంవత్సరంలో నిర్మాణం చేశారు. ఆనాటి నుండి నేటి వరకు నిత్యం వేలాది వాహనదారులు రాకపోకలు జరుపుతున్నారు. దీంతో ఆ రోడ్డు మార్గాన వర్షాకాలం సమయంలో నీరు నిలిచి గుంతలు, గుంతలుగా ఏర్పడి అవి పెద్దగా అయ్యి, ఆ గుంతలలో వాహనదారులు పడి ఎందరో ప్రాణాలను కోల్పోతున్నారని మంత్రికి వివరించారు. గతంలో ఎన్ని సార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదని ఆయన మంత్రికి వివరించారు. ఈ రోడ్డు మార్గాన నాగారం ఘట్కేసర్ కూ నిత్యం వేలాది వాహనదారులు తిరుగుతుంటారని ఆయన చెప్పారు. ప్రతి రోజు అక్కడక్కడ గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారని చెప్పడంతో మంత్రి వెంటనే స్పందించి. ఈ రోడ్డును పరిశీలించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు గణేష్ యాదవ్ తెలిపారు.

## విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు అందజేత



**శ్రీకాకుళం, డిసెంబరు 31 (నిఘా న్యూస్):** రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పిలుపు మేరకు నూతన సంవత్సర వేడుకల్లో,పుష్ప గుచ్చాలు, గజమాలలు, బొకెలు తెచ్చి డబ్బు వృధా ఖర్చులు చేయకుండా విద్యార్ధులకు పుస్తకాలు, పెన్నులు తేవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టెక్కలి కళింగవైశ్య సంఘ సభ్యులు మంగళవారం నందిగాం మండలం నౌగాం గ్రామంలో రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చన్నాయుడుని కలసి టెక్కలి శ్రీ సీతారామ బుక్ స్టోర్ పేరు మీద రూ.21 వేలు చెక్కును ఆందజేయటం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మా పిలుపు మేరకు వెంఠనే స్పందిస్తూ చెక్కు అందజేసిన టెక్కలి కళింగ వైశ్యసంఘం సభ్యులకు అభినందలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్.ఎన్.రమణ, కోరాడ రాంప్రసాద్ తంగుడు సుధాకర్, టంకాల సూర్యారావు, కంద్యన పెద్రాజు, జామి వెంకటేశ్వరరావు, కోరాడ నాగభూషణం బోయిన రామచంద్ర రావు, బొరిగి శ్రీధర్ పట్నాన గణేష్, టంకాల బాబ్జీ పొట్నూరు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కులగణనపై.. అభ్యంతరాల స్వీకరణ గడువు పెంపు



**విశాఖపట్నం, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** ఎస్సీ కులగణన పై నిర్వహిస్తున్న అభ్యంతరాల ఆడిట్ ప్రక్రియ స్వీకరణ గడువును జనవరి 7వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు విశాఖ జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ తెలిపారు. డిసెంబర్ 31వ తేదీతో గడువు ముగియనుండడంతో మరొక వారం రోజులు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్ఓపి విధి విధానాలు తెలుపుతూ ప్రభుత్వం ప్రభుత్వం 265 నెంబర్ జీవో విడుదల చేసినట్లు తెలిపారు.




మల్లాపూర్ లోని విజ్ఞాన భారతి ఉన్నత పాఠశాలలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ పాఠశాల కరస్పాండెంట్ పి.బుచ్చిరెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.
*–నాచారం, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):*

## అంకిత భావంతో విధులు.. అనతి కాలంలోనే ప్రశంసలు



**హైదరాబాద్, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** అమీర్ పేట్ జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ గా డాక్టర్ రావుఫ్ గత జూన్ నెలలో పదవి బాధ్యతలు స్వీకరించారు. అయితే వారు వృత్తి ధర్మంలో భాగంగా సమయపాలన పాటించడం, అంకిత భావంతో విధులు నిర్వహించడం ద్వారా 6 నెలల్లోనే ఆసుపత్రికి కాయకల్ప అవార్డు రావడంతో పాటు, వైద్య శాఖ ఉన్నతాధికారులతో ప్రశంసలు పొందారు. వైద్య శాఖ ఉన్నత అధికారుల సూచనలు పాటిస్తూ, డాక్టర్లతో సమన్వయంతో ఉంటూ రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందే విధంగా అహర్నిశలు కృషి చేస్తున్నారు. అన్ని వైద్య విభాగాలలో నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఆసుపత్రిని అభివృద్ధి పథంలో కొనసాగిస్తున్నారు. ఆసుపత్రి పరిపాలన విభాగం సైతం సజావుగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రావుఫ్, ఆర్.ఎం.ఓ డాక్టర్ వినాయక్ రావు మాట్లాడుతూ ఆరోగ్య శాఖామంత్రి దామోదర్ రాజనర్సింహతో పాటు, వైద్య శాఖ ఉన్నత అధికారుల సహాయ సహకారాలతో ఆసుపత్రికి అభివృద్ధి పథంలో కొనసాగించడం జరుగుతుందని వివరించారు.

## సిపిఐ(ఎం) నేత పూర్ణకంటి దేవయ్య మృతి

### నివాళులు అర్పించిన పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు.



**వైరా, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడు గ్రామంలో సిపిఐ(ఎం) పార్టీ సానుభూతిపరులు పూర్ణకంటి దేవయ్య (92) వయోభారంతో మరణించారు. మృతునికి ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మంగళవారం సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా డివిజన్ కమిటీ సభ్యురాలు మచ్చా మణి, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు పూర్ణకంటి దేవయ్య భౌతికకాయాన్ని సందర్శించి పార్టీ జండాను కప్పి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వీరితోపాటు సీనియర్ నాయకులు మల్లెంపాటి రామారావు, వాసిరెడ్డి విద్యాసాగర్ రావు, మల్లెంపాటి వీరభద్రరావు, మల్లెంపాటి ప్రసాదరావు, పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, గుమ్మా నరసింహారావు, నాయకులు ఇమ్మడి సుధీర్, దేవబత్తిని నరసింహారావు, పాపగంటి రాంబాబు, కిన్నెర మోతీ, పల్లెబోయిన కృష్ణ, బొడ్డు కృష్ణ తదితరులు నివాళులు అర్పించారు.

## నీటి సరఫరాను పరిశీలించిన కార్పొరేటర్ అమృత




**అంబర్ పేట, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** నల్లకుంట డివిజన్ లోని బస్తీలు, కాలనీలలో నెలకొన్న మంచినీటి లో ప్రెషర్ సమస్యను వెంటనే పరిష్కరించాలని డివిజన్ కార్పొరేటర్ వై.అమృత జల మండలి అధికారులను ఆదేశించారు. మంగళవారం తెల్లవారు జామున డివిజన్ లోని తిలక్ నగర్, భవానీ టెంపుల్, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ లైన్, రోహిణి చాంబర్స్ తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ జలమండలి మేనేజర్ రోహిత్ తో కలిసి పర్యటించి మంచినీటి సరఫరా తీరుతెన్నులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత 15 రోజులుగా బస్తీలలో లో ప్రెషర్ తో మంచినీటి సరఫరా జరుగుతుందని, దీనివల్ల మంచినీరు సరిపోక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. లోప్రెషర్ ను నివారించే దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు సరిపడా మంచినీటిని సరఫరా చేయాలని కార్పొరేటర్ జలమండలి అధికారులను కోరారు.

# పీలేరు అభివృద్ధి సమితి ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలు





## రహదారి భద్రత, శాంతి భద్రతలపై ప్రయాణికులకు అవగాహన

**పీలేరు, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** పీలేరు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో పీలేరు అభివృద్ధి సమితి ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఆర్టీసీ డిపో మేనేజర్ బండ్ల కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి బండ్ల కుమార్ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఆ వెంటనే బిస్కెట్లు, మిఠాయిలను ప్రయాణికులకు పంపిణీ చేశారు. కొత్త సంవత్సరాన్ని వేడుకలతో స్వాగతిస్తూ, ప్రజలు ప్రయాణికులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం మొత్తం ఆహ్లాదకరమైన వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 2024లో జరిగిన మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గత సంవత్సరంలో జరిగిన అభివృద్ధి పనులు, ప్రజల సహకారం, ఇతర సమాజసేవా కార్యక్రమాలను వివరించారు. 2025లో పీలేరు నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఆనందంతో జీవించాలని, అష్టైశ్వర్యాలతో తులతూగాలని ప్రార్థించారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, రహదారి నియమాలు ఖచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. పట్టణ వీధుల్లో గొడవలు చేయరాదని, పోలీసు నియమ నిబంధనలు పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కొత్త సంవత్సర వేడుకల్లో ప్రజలు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీలేరు అభివృద్ధి సమితి కన్వీనర్లు డాక్టర్ వంగిమల్ల రామచంద్ర, డాక్టర్ జానం గంగిరెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మల్లెల జాకీర్ హుస్సేన్, సీనియర్ పాత్రికేయులు పఠాన్ జాకీర్, 'షీ' యోగా సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పి.వి.ఎస్. లక్ష్మి, అడ్వకేట్ డాక్టర్ రాయల సుధాకర్ రాయలు, మానవతా సభ్యుడు పోస్టల్ రమణ, బుక్ స్టాల్ రమణ, ఆటో యూనియన్ నాయకులు సయ్యద్ చాంద్ బాషా, మహబూబ్ బాషా, కలకడ బాబు, కిషోర్ కుమార్ రాజు, సాదిక్, శివయ్య, అల్తాఫ్, ఆర్టీసీ సిబ్బంది, స్థానిక ప్రయాణికులు, వివిధ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కరాటే ఛాంపియన్ ట్రోఫీలో పీవీ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**మేడ్చల్, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** ఇటీవల జరిగిన జాతీయస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ లో మేడ్చల్ పట్టణంలోని పీవీ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, సినీ యాక్టర్ తల్వార్ సుమన్ విచ్చేశారు.మొత్తం 18 మంది విద్యార్థులు పాల్గొనగా వీరిలో ఇద్దరికి ఎం.ప్రవస్తి, రెశ్వంత్ కు స్వర్ణ పతకాలు, ఎం.నవదీప్, ఎన్.శ్రీమన్, ప్రిన్స్ కుమార్, ధశరత్, అమన్ ఉద్దీన్ కు సిల్వర్ పథకాలు, ఎన్.జాహ్నవి, బి.రోహన్, జె.అభినవ్, వై.సుమిత్, టి.లిఖిత్, జి.సాయి వర్షిత్, వి.రిషికేష్, ఎం.గురుస్వారూప్, ఎం.కే.సృజన్, కృష్ణ, జాష్ణవి కాంస్య పథకాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ రామేశ్వర్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజం లో ప్రతి ఒక్కరు స్వీయ రక్షణ కలిగి ఉండాలని, దానికి అనుగుణంగా విద్యార్థులకు కరాటే లో శిక్షణను ఇస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇంకా ఎక్కువ పతకాలు సాధించేలా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం కరాటే మాస్టర్ హరి ప్రసాద్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# డాక్టర్ వేదాంతంకు నాట్య విభూషణ అవార్డు




**పామర్రు, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్య కళాపీఠం కూచిపూడి విశ్రాంత ప్రధాన ఆచార్యులు, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు సభ్యులు, కళారత్న, డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రికి అరుదైన అవార్డు లభించింది. ఈ విషయాన్ని కూచిపూడిలో మంగళవారం అవార్డు గ్రహీత రామలింగ శాస్త్రి విలేఖరులకు తెలియజేశారు. డిసెంబర్ 27, 28, 29, తేదీ వరకు విశాఖపట్నంలో నటరాజ మ్యాజిక్, డ్యాన్స్ అకాడమీ నేతృత్వంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ట్రెడిషనల్ డ్యాన్స్ వేడుకలలో నాట్య విభూషణ్ అవార్డు 2024 బహుకరించారు. ఈ ఫెస్టివల్ డైరెక్టర్ బి.ఆర్ విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నాట్య మహోత్సవంలో భాగంగా ఆయనను సత్కరించినట్లు తెలియజేశారు. విశాఖపట్నంలో గల సాగర తీరాన బీచ్ కన్వర్షన్ సెంటర్ నందు నిర్వహించిన ఈ వేడుకలలో నృత్య కళాకారుల సందడితో ఆ ప్రాంతం మారుమోగిందని వివరించారు. ఈ సందర్భంగా రెండు వెలకు పైగా పాల్గొన్న నృత్య కళాకారులతో పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చిన్న సత్యం నృత్య దర్శకత్వంలో ప్రాచుర్యం పొందిన బ్రహ్మాంజలి పూజ నృత్యంను బృందనాట్యంగా ప్రదర్శించారని, ఆ ప్రాంతం మరో కూచిపూడిగా విరాజిల్లిందని ఆయన తెలిపారు.

# కరెంటు చార్జీలు తగ్గించాలని సిపిఎం కరపత్రాల ప్రచారం



**పామర్రు, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమిప్రభుత్వంఎన్నికల ముందు మేము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలుపెంచబోమనివాగ్దానంచేసి ఆ వాగ్దానాన్ని వమ్ము చేసి ప్రజలపై కోట్లాది రూపాయలు సర్దుబాటుచార్జీలు, ట్రూ ఆఫ్ చార్జీలు పేరుతో వసూలు చేయటం జరుగుతుంది. పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని సర్దుబాటు చార్జీలను ప్రభుత్వమేభరించాలనిస్మార్ట్‌మీటర్లను పెట్టవద్దని ఆదానిపై వచ్చిన ఆరోపణపై విచారణ చేయాలని గత వైసిపి ప్రభుత్వం అదాని దగ్గర లంచంగా తీసుకున్న 1750 కోట్ల రూపాయల పై విచారణ చేయాలని దోషులను శిక్షించాలని కోరుతూ సిపిఎం పార్టీ మొవ్వ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటికి మొవ్వ గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండలకార్యదర్శిశీలంనారాయణరావు మొవ్వ శాఖ కార్యదర్శి కాకి రాజశేఖర్ మొవ్వ శాఖ సభ్యులు చిగురుపల్లి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

### పట్టపగలే దొంగతనాలు..

# కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

**ముధోల్, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** దొంగలకు దొంగతనాలు చేయడం, చాలా తెలికైపోయింది. అలా వచ్చి, ఇలా పని కానించి వెళ్లిపోతున్నారు. పగటి పూట దొంగతనాలకే దొంగలు మొగ్గు చూపుతున్నట్టు నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రంలోని సాయి మాధవ్ నగర్ లో జరిగిన ఘటనే అందుకు నిదర్శనం.కాలనీ కి చెందిన డికొండవార్ సాయినాథ్ ఒక దర్జీ షాపుకి, భార్య అంగన్వాడీ టీచర్ పనికి వెళ్లారు. వారు మంగళవారం మధ్యాహ్నం 12.45 గంటల



సమయంలో ఇంటికి తిరిగి వచ్చే సరికి ఇంటి తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న డబ్బు, బంగారు, వెండి నగలు గుర్తు తెలియని వ్యక్తులు దోచుకెళ్లారు. దీంతో జరిగిన ఘటనపై ముధోల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై కె.సంజీవ్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం 4 తులాల బంగారం,50 తులాల వెండితో పాటు, రూ.40 వేల నగదు చోరీ అయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని, దీనిపై కేసు నమోదు చేసుకుని, డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం తో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**రామంతపూర్, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం రామంతపూర్ లోని స్ఫూర్తి ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెస్ట్ కి ముఖ్య అతిథిగా హాజరై పట్టాలను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా కళాశాల యాజమాన్యాలు అవసరమైన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సురేష్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సాయి జెన్ శేఖర్, ప్రశాంత్ గౌడ్, పవన్, సూరం శంకర్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ లబ్ధిదారులకు ఒక రోజు ముందే కొత్త ఏడాది సంబరం

### ఎంపీ.డాక్టర్.బైరెడ్డి శబరి



**నందికొట్కూరు, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** అర్హులైన పెన్షన్ లబ్ధిదారులకు ఒక రోజు ముందే కొత్త సంవత్సరం సంబరం చేసుకున్నారని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం నందికొట్కూరు పట్టణం, ముచ్చుమర్రి గ్రామాలలో అర్హులైన పెన్షన్ లబ్ధిదారులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త ఏడాదికి ఒక రోజు ముందే అర్హులకు పెన్షన్ అందించి వారి కుటుంబాల్లో ఆనందం నింపిన విజనరీ నేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దివ్యాంగులు, వితంతు, వృద్ధులు, ఒంటరి మహిలు, గీత, నేత,డప్పు కళాకారులు, ఫిషరీస్ తదితర అర్హులైన వారందరికీ టీడీపీ ప్రభుత్వం పెన్షన్ అందించి వారి ఇళ్లలో ఆనందాన్ని అందించిందని, చంద్రబాబు నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వానికి పెన్షన్ దారులు అండగా నిలువాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

## పెదపూడిలో కొత్త పెన్షన్లు మంజూరు



**పామర్రు, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** ఎన్.టి.ఆర్,భరోసా పెన్షన్ స్కీమ్ ద్వారా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న పెదపూడి గ్రామానికి చెందిన తాతా జగదీష్ కు కూటమి ప్రభుత్వం డయాలసిస్ పెన్షన్ మంజూరు చేసింది. ఆ మొత్తం స్థానిక నాయకులు నాగేంద్రరావు, శివ సత్యనారాయణ సమక్షంలో సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ ఆంజనేయులు సోమయాజుల అందజేశారు. అదేవిధంగా నవంబర్ 23 వ తారీఖున మరణించిన తాతా అర్జునరావు సతీమణి అరుణకు పెన్షన్ మంజూరు అయింది. కుల మత ప్రాంతీయ భావాలకు పార్టీలకు అతీతంగా. అర్హులైన అందరికీ త్వరలో పెన్షన్ మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు.

## కేజీబీవీ పాఠశాలను సందర్శించిన అధికారులు



**లోకేశ్వరం, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను మండల విద్యాశాఖాధికారి చంద్ర కాంత్, ఎంపిడిఓ వెంకట రమేష్, తహసీల్దార్ మోతిరాం సందర్శించారు. ఈ క్రమంలో విద్యార్థుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సమ్మె కారణంగా విద్యార్థుల యోగ క్షేమాలు చూసుకుంటున్నమని వెల్లడించారు. పాఠశాలలో ప్రస్తుతం ముగ్గురు ప్రత్యామ్నాయ ఉపాధ్యాయులను నియమించామని మండల విద్యాశఖదికారి చంద్రకాంత్ తెలిపారు.

## పాకాల ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సంజీవ రాయుడు



**చంద్రగిరి, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల పోలీస్ స్టేషన్ లో పాకాల ఎస్ఐగా యం.ఎన్.సంజీవరాయుడు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పాకాల ఎస్ఐ సంజీవ రాయుడు మాట్లాడుతూ తిరుపతి ఎస్పీ ఆఫీస్ వి.ఆర్ నుంచి పాకాల ఎస్ఐగా మంగళవారం బాధ్యతలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. పాకాల పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు నా వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానులేనని, ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పోలీసు జాగిలాలతో ముమ్మర తనిఖీలు




**నారాయణపేట, డిసెంబర్ డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** జిల్లా కేంద్రంలో నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో పలు ప్రదేశాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్ తెలిపారు. గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన గురించి, అక్రమ రవాణా జరగకుండా జిల్లా కేంద్రంలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా పార్సెల్ సర్వీసెస్ లో కొరియర్ సెంటర్లలో పాన్ షాప్ లలో బస్టాండ్ లో, బార్స్, లాడ్జిలలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజలు, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వినియోగిస్తున్న లేదా రవాణా చేసిన, సరఫరా చేసిన వెంటనే డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని అదనపు ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై ఆంజనేయులు, నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పరమేష్ పాల్గొన్నారు.

## నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

### ముధోల్ ఎస్సై సందీప్ కుమార్




**ముధోల్, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** పోలీసు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ముధోల్ ఎస్ఐ సంజీవ్ కుమార్ అన్నారు. డిసెంబర్ 31 సెలబ్రేషన్స్, నూతన సంవత్సర వేడుకలను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సోమవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించ రాదని, మద్యం సేవించి వాహనాలు నడప వద్దని సూచించారు. తాగి వాహనాలు నడిపితే డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు చేసి వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## ఎస్ టి యు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




**శ్రీకాళహస్తి, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి మండల విద్యాశాఖ అధికారులు భువనేశ్వరి అంబటి బాలయ్య, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు, ఆర్బిఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి శ్రీకాళహస్తి డివిజన్ కన్వీనర్ వూడి సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఎస్టియు డైరీ, కాలమాన పట్టికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ చిర్రి హరికృష్ణ, ఎస్ టి యు శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు రమణయ్య, శ్రీనివాసులు, శ్రీకాళహస్తి మండలం విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది, ఎస్ టి యు నాయకులు పాల్గొన్నారు.

## నిఘా ఎఫెక్ట్...

## ఆక్రమ నల్లా కనెక్షన్ ను తొలగింపు




**అంబర్ పేట, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** అంబర్ పేట చే నెంబర్ లోని వైన్ షాప్, టెంట్ హౌస్ లా యాజమానులు ఓ స్వీట్ హౌస్ కు సంబంధించిన నల్లా కనెక్షన్ ద్వారా అక్రమంగా మంచినీటిని తోడుకుంటున్న విషయాన్ని నిఘా తెలుగు జాతీయ దినపత్రిక వెలుగులోకి తీసుకువచ్చింది. "అక్రమ నల్లా కనెక్షన్ ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు" అనే శీర్షికతో నిఘా పత్రికలో వార్త కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన జలమండలి అంబర్ పేట సబ్ డివిజన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ విష్ణువర్ధన్, మేనేజర్ రోహిత్ లు మంగళవారం ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పరిమళ గురురాజా స్వీట్ షాప్ కు సంబంధించిన నల్లా కనెక్షన్ వైన్ షాప్, టెంట్ హౌస్ లా యజమానులు మోటర్లు పెట్టి అక్రమంగా వాడుకుంటున్నట్లు జలమండలి అధికారులు గుర్తించారు. అక్రమ నల్లా కనెక్షన్ ను సిబ్బందితో కట్ చేయించారు.

## విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం



**వలిగొండ, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో సంగెం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన వసతుల కల్పన, నాణ్యతలను మండల పంచాయతీ అధికారి డి కేదార్ ఈశ్వర్ తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించాలని నాణ్యమైన వంట సరుకులను వినియోగించాలని వంటగది, భోజనశాల చుట్టుప్రక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించడం జరిగింది. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### తలారి సేవలు మరువ లేనివి..

# సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి




**మహబూబాద్, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** మహబూబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక వివేకానంద సెంటర్ లో ప్రజానాయకుడు మహబూబాద్ మాజీ సిపిఐ సహాయ కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ తలారి వెంకటేశ్వరరావు 12వ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ సారధి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహబూబాద్ ప్రాంత సిపిఐ పార్టీకి తలారి వెంకటేశ్వరరావు చేసిన సేవలు మరువలేనివి అన్నారు. పాత బజార్ ఉద్యమంలో ఆయన చేసిన సేవలు నిత్యం ప్రజల మధ్యలో ఉండి వారి సమస్యలకై అనునిత్యం పోరాడేవారు వెంకటేశ్వరరావు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో వెంకటేశ్వర కీలక భూమిక పోషించారని తెలంగాణ ఉద్యమంలో బంద్ పాటించినప్పుడల్లా ఉద్యమాన్ని ముందుకు నడిపిన వ్యక్తి తలారి వెంకటేశ్వరరావు అన్నారు. భూ పోరాటాలలో ఆయన చేసిన సేవలు మరువలేనివి అన్నారు. తలారి వెంకటేశ్వరరావు చేసిన సేవలకు సిపిఐ ఏర్పాటు చేసిన కాలనీకి తలారి వెంకటేశ్వరరావు కాలనీగా నామకరణం చేయడం జరిగింది అన్నారు. తలారి వెంకటేశ్వరరావు సేవలను ఇళ్ల స్థలాలు, ఇండ్లు పొందిన పేదలు మరవలేమని, అనతి కాలంలోనే మంచి నాయకులను కమ్యూనిస్టు పార్టీ కోల్పోవడం దురదృష్ట కరమని భారత కమయునిస్టు పార్టీకి తీరని లోటుగా భావిస్తూ, అమరుల ఆశయ సాధన కోసం మరింత కృషి చేయాలని వారు కోరారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, ఆబోతు అశోక్, హర్షవర్ధన్ మిరియాల మల్లికార్జున్, బాధావతు బాలాజీ, రాగం మల్లయ్య, తలారి వెంకటేశ్వరరావు కుమార్తె కుమారి,గాదం శ్యాం ప్రసాద్, యాదవ్, డి.రమేష్, కోనా సత్యం,బోల్ల చిలువేరు వికాస్,మద్దినేని నర్సమ్మ, ఐలయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి బాటలో తెలంగాణ



**పహాడీషరీఫ్, డిసెంబర్ 30 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రాన్ని ఏడాదిలో ప్రగతిపథంలో సీఎం రేవంత్రెడ్డి, కాంగ్రెస్ సర్కార్ ఆర్థిక ఆటుపో ట్లను అధిగమిస్తూ ప్రభుత్వం అభివృద్ధిలో ముం దుకు దూసుకు పోతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ చైర్మన్ యూసఫ్ ఖాద్రి అన్నారు. మూసీ ప్రక్షాళన, ఫోర్త్ సిటీ, ఆర్ఆర్ఆర్, మెట్రో, గురుకులాల్లో సమీకృత భవనాలు ఏర్పాటుకు ఎదుర్కొంటూ అభివృద్ధిబాటలో రేవంత్ సర్కార్ ఉందన్నారు. అప్పులో కూరుకు పోయిన రాష్ట్రానికి సీఎంగా బాధ్యతలు చేపట్టిన రేవం త్ రెడ్డి దశలవారీగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. తీవ్ర నిరాశ నిస్పృహ లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ధైర్యాన్ని కల్పించి వారి సమస్యలను పరిష్క రిస్తున్నా రని, ప్రాజెక్టుల విషయంలో ప్రత్యేక దృష్టిపెట్టారని చెప్పారు. గతంలో చంద్రబాబు నాయుడు హైటెక్ సిటీని, వైఎస్ రాజశేఖర్ రెడ్డి రింగురోడ్డు నిర్మించినట్లుగానే అభి వృద్ధి చేసినట్లు రేవంత్ రెడ్డి మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు, ఫోర్తుసిటీ, రీజనల్ రింగ్ రోడ్డు తదితర మూడు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టార న్నారు. మూసీ ప్రక్షాళన పునర్జీవనమే లక్ష్యంగా చేపట్టిన మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు మొత్తం హైదరా బాద్ నగరానికి కొత్త కళ వస్తుంది అనడంలో అతిశయోక్తి లేదన్నారు. సమీకృత గురు కులాలు ప్రస్తుతం రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీవర్గాల వారికి వేరు వేరుగా గురుకు లాలు, పాఠశాలలు ఉండేవన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పేరిట ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున నిర్మించడం అభినందనీయమన్నారు.

# ఆహ్లాదానికి నెలవుగా పార్కుల సుందరీకరణ

### శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** ఐటీ పరిశ్రమలు అధికంగా ఉన్న శేరిలింగంపల్లి జోన్‌లో మాల్స్?? హాల్స్??కు ప్రత్యామ్నాయంగా ఆహ్లాదాన్ని అందించేలా పార్కులను తీర్చిదిద్దుతున్నట్లు శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే థీమ్ పార్కులను అద్భుతంగా తీర్చిదిద్దినట్లు స్పష్టం చేసారు. జోన్ పరిధిలో జడ్‌సీ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా మాదాపూర్‌లోని కావూరి హిల్స్?? పార్కును అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ అద్భుతమైన థీమ్‌లతో రూపొందించిన పార్కులు జోన్‌కే ప్రత్యేకంగా నిలుస్తున్నాయని, వాటి స్ఫూర్తితోనే కాలనీలలోని పార్కులను పూర్తి స్థాయిలో సుందరీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. వాకింగ్ ట్రాక్, చిన్నారులకు ఆట పరికరాలు, పచ్చదనం, ప్రహరీ గోడలపై అందమైన, వ్యాయామానికి స్ఫూర్తినిచ్చే చిత్రాల పేయింటింగ్ చేపడుతున్నామన్నారు. కాలనీలలోని ప్రతి పార్కును సుందరంగా తీర్చిదిద్దటం ద్వారా ఉదయం, సాయంత్రం వేళలో కాలనీ వాసులు ఆహ్లాదం కోసం సేద దీరేలా అందుబాటులోకి తీసుకువస్తామని జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. కావూరి హిల్స్?? పార్కులో మరమ్మతు పనులను వేగం పెంచాలని, కాలనీలో ఎస్బీఐ బ్యాంకు సమీపంలో అదనంగా పార్కు అభివృద్ధి కోసం అంచనాలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పుడున్న వాటికి తోడు అదనంగా ఏర్పాటుకు అవకాశం ఉన్న చోట తప్పకుండా వాటిని తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. కాలనీ సంఘాలు సైతం పార్కుల పరిశుభ్రతపై దృష్టి కేంద్రీకరించాలని, పరిసరాలు దుర్వినియోగం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ మోహన్‌రెడ్డి, ఈఈ కేవీఎస్ఎన్ రాజు నాగిరెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**మేడ్చల్, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక నరసింహ రెడ్డి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. 4, 10 వార్డులలో రూపాయలు 10 లక్షల చొప్పున వ్యయంతో నిర్మించనున్న యుజిడి పనులను స్థానిక కౌన్సిలర్లు తుడుం గణేష్, బత్తుల శివ కుమార్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. అదేవిదంగా 18వ వార్డులో రూపాయలు 5 లక్షలతో, 21 వ వార్డులో రూపాయలు 8 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను కౌన్సిలర్లు పాలకుర్తి భవానీ రాఘవేందర్ గౌడ్, నారెడ్డి కృష్ణవేణి రవీందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మార్క్ పాలనతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు అభివృద్ధి పనులను చేపడుతూ తెలంగాణ రైజింగ్ కు పాటుపడుతున్నారని కొనియాడారు.మేడ్చల్ పట్టణంలో అవసరమున్న ప్రతి వార్డులో నూతన రోడ్లు, డ్రెయిన్ లను నిర్మించినట్టు పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధికి, ప్రగతికి దిక్సూచిగా నిలిపేందుకు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, అధికారులతో కలిసి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.నాగి రెడ్డి, నాయకులు మర్రి నరసింహ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, రవీందర్ రెడ్డి, శ్యామ్ రావు, స్థానిక ప్రజలు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వయం పాలన దిశగా ఆదివాసీల చైతన్య సదస్సు





**అల్లూరి జిల్లా/మాడుగుల, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** మనిషిగా స్వేచ్ఛ జీవన పోరాటంలో స్పార్టకస్ బీర్సా ముండా కొమరం భీమ్ అల్లూరి వరకు సాగించిన పోరాటమే ఆదివాసి హక్కుల సాధన పోరాటం. స్వయం పాలన దిశగా మరింత చైతన్యవంతంగా ప్రతి ఒక్కరూ కదలాలని పిలుపునిచ్చిన ఆదివాసీ హక్కుల వేదిక నాయకులు. ఆదివాసీల పోరాటానికి మద్దతుగా 'జి' మాడుగుల గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఆదివాసులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ధమనకాండ నశించాలి అంటూ నినాదాల హోరు. ఆదివాసుల స్వయం పాలన హక్కుల సాధన క్రమంలో భాగంగా 'జీ' మాడుగుల మండలంలోని రామాలయం వీధిలో సదస్సు నిర్వహించారు. అల్లూరి జిల్లా జి మాడుగుల సర్పంచులు ఎంపీటీసీల ఫారం ప్రజాప్రతినిధులు విద్యార్థి యువకులు జిల్లాలోని గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. ఈ సదస్సుకు సర్పంచులు ఎంపిటిసిల ఫారం అధ్యక్షులు అధ్యక్షత వహించారు. ఆదివాసి చట్టాల అవగాహనపై ప్రధాన వక్త పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది వేడంగి చిట్టిబాబు మాట్లాడుతూ 250 సంవత్సరాల నుండి దేశంలో ఆదివాసీలు తమ హక్కుల కోసం స్వపరిపాలన కోసం ఉద్యమిస్తున్నారని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫిఫ్త్ షెడ్యూల్ (ఐదవ షెడ్యూల్) వన్ ఆఫ్ సెవెంటీ చట్టాలను ఉల్లంఘిస్తున్న సందర్భంలో ప్రభుత్వాల ధమననీతికి వ్యతిరేకంగా ఆదివాసీలు ఉద్యమించారు. సహజ వనరులను కార్పొరేట్లకు అతి చౌకగా అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమిస్తున్న ఆదివాసీలకు మనమంతా అండగా ఉండాలని కోరారు. దండకారణ్య ఉద్యోగ సంఘం కేంద్ర ప్రధాన కార్యదర్శి మాణిక్యం సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వాలు చేసే అక్రమ పనులను ప్రశ్నించారు. ఉద్యమించే ఆదివాసులకు మనం అండగా ఉండాలని ఆదివాసి ప్రాంతాల్లో విద్యా వైద్యం కోసం మనమంతా పోరాడాలని ఆదివాసీల కోసం ఉద్యమిస్తున్న వారికి నిరంతరం అండగా ఉండాలని కోరారు. పీసా చట్టం అమలుకై ఉద్యమించాలని చట్టాల అమలుకై చైతన్యవంతంగా ఉద్యమించాలన్నారు. ఉద్యమాలు పోరాటాల ద్వారా ప్రశ్నించే స్థాయి వస్తుందని ఆదివాసులు చట్టాలపై చైతన్యంతో ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ఎంపీటీసీలు నాయకులు దండకారణ్యం విమోచన సమితి నాయకులు అడ్వకేట్ సిద్ధార్థ దొర సదస్సును ఉద్దేశించి మాట్లాడారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని సదస్సును విజయవంతం చేశారు.



బాగ్ అంబర్ పేట్ డివిజన్ పరిధిలోని డిడి కాలనీ బి లేన్ నుండి సి లేన్ వరకూ రూ.55 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న వరద నీటి కాలువ అభివృద్ధి పనులను మంగళవారం అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, స్థానిక కార్పొరేటర్ పద్మతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ విష్ణువర్ధన్, మేనేజర్ రోహిత్, జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):*

## కొత్త సంవత్సరంలో ప్రశాంత జీవితం గడపాలి

### మేడ్చల్ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ



**మేడ్చల్, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ, ఉమ్మడి మేడ్చల్ మండల ప్రజలందరికీ మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ మాట్లాడుతూ కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని, అందరికీ మంచి జరగాలని నూతన సంవత్సరం సందర్భంగా ఆకాంక్షించారు. ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి ఇంటా సంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరూ ఆనందకరమైన జీవితం గడపాలని, విద్యార్థులు, యువత నూతన లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని, వాటిని చేరుకునేలా ఒక ప్రణాళికతో ముందుకు సాగాలని కౌన్సిలర్ కోరారు.

## బాల్య వివాహ నిర్మూలనపై అవగాహన




**గోకవరం, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** స్త్రీ శిశు సంక్షేమ శాఖ కోరుకొండ ప్రాజెక్ట్ పరిధిలోని 14 గ్రామల గ్రామస్థాయి బాల్య వివాహాల నిర్మూలన పరిరక్షణ కమిటీ సభ్యులకు బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన కల్పించారు. బాలికల సంరక్షణ, మొదలగు అంశములపై తీసుకోవలసిన కార్యాచరణపై మండల స్థాయి శిక్షణ నిర్వహించారు. ఎంపీడీవో గోవిందు పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రేవతి లక్ష్మీ, ఇందిరా రాణి, ఐ.సి.డి.ఎ.సూపర్వైజర్స్ ఏ.జయంత్ రాజు. ఏటీఎం/ఎం.పి.డి.ఓ గోవింద్, అని పి ఆర్ డి రాజేశ్వరరావు ఏసిపి వీడియో రిసోర్స్ పర్సన్స్ గా శిక్షణ ఇవ్వడం జరిగింది.

## శివానంద ఆశ్రమాన్ని సందర్శించిన విద్యార్థులు



**ధర్మపురి, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలోని విద్యా భారతి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా గ్రామ శివారులోని ప్రముఖ శివానంద ఆశ్రమాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గోనె లక్ష్మీనారాయణ అక్కడి ఆధ్యాత్మిక అంశాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం 2025 నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా న్యూ ఇయర్ కేక్ కట్ చేసి వేడుకలను సెలబ్రేట్ చేసుకున్నారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ కలిసి ఓకే చోట సహపంక్తి భోజనాలు చేశారు.

# కురుమ కుల పరపతి సంఘం అధ్యక్షునిగా దయ్యాల సుధాకర్



**వరంగల్, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని కరీమాబాదులో గల బీరన్న దేవాలయంలో మంగళవారం శ్రీ అక్క మహంకాళి కురుమ కుల పరపతి సంఘం ఆరవ మహాసభలో ఎన్నికలు నిర్వహించారు. నూతన కమిటీ అధ్యక్షునిగా దయ్యాల సుధాకర్ ఉపాధ్యక్షులు మండల జంపయ్య ప్రధాన కార్యదర్శి దయ్యాల వీరేశం సహాయ కార్యదర్శి కోరే రమేష్ ఆర్గనైజర్లు కంచర్ల యాదగిరి నరిగే సతీష్ కుమార్ ముఖ్య సలహాదారు నరిగే శ్రీనివాస్ కార్యవర్గం మండల రాజు గౌడ తిరుపతి ఎమ్మె జనార్ధన్ అన్న కుమారస్వామి గొట్టసదానందం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతి సభ్యుడు సంఘ అభివృద్ధికి కమిటీకి సహకరించాలని వారు తెలిపారు.

# తుక్కుగూడలో ముదిరాజుల క్యాలెండర్ ఆవిష్కరణ



**తుక్కుగూడ, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** తుక్కుగూడ లోని ముదిరాజుల సంక్షేమానికి నిరంతరం పాటు పడతానని ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పోసాని బాలయ్య ముదిరాజు అన్నారు. తుక్కుగూడ ముదిరాజ్ సంఘం భవనంలో అధ్యక్షుడు పోసాని బాలయ్య ముదిరాజు అధ్యక్షతన ముదిరాజ్ 2025 నూతన క్యాలెండర్ ను తుక్కుగూడ మున్సిపల్ కౌన్సిలర్ సప్పిడి రాజు ముదిరాజు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ అందరి సహకారంతో సంఘ అభివృద్ధికి పాటుపడుతామన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కార్యవర్గానికి అలాగే ఆర్థికంగా సహకరించిన స్పాన్సర్లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు పోసాని సత్యనారాయణ ముదిరాజ్, ముదిరాజ్ సంఘ కార్యవర్గ సభ్యులు, ముదిరాజ్ పెద్దలు, మత్స్యకార సొసైటీ సభ్యులు , గ్రామ ముదిరాజ్ బంధువులు పాల్గొన్నారు.

# సరైన ప్రణాళికతో భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి

## జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి




**రాజమండ్రి, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** నూతన సంవత్సర దినోత్సవాన్ని, సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లా ప్రజలకి, ప్రజా ప్రతినిధులకు, అధికా రులకి, అనది కారులకు మంగళవారం ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శు భాకాంక్షలు తెలియ చేశారు. ఈ సందర్భంగా కలెక్టరు తన సందేశంలో నూతన సంవత్సర వేళ అందరి కుటుంబాల్లో సంతోషాలు వెల్లి విరవాలని, ఆరోగ్యంతో వర్ధిల్లాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ నూతన సంవత్సర వేళ విద్యార్థులు అందరూ చక్కగా చదువుకుని, మార్చి నెలలో రాసే పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించాలని అభిలాష వ్యక్తం చేశారు. విద్యార్థులు భవిత, భవిష్యత్తుని చక్కగా ఉండాలనీ ప్రభుత్వం అన్నీ విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తున్నట్లు, వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమాజంలో మంచి పౌరులుగా వ్యక్తులుగా ఎదగాలనీ ఆమేరకు తమ వంతుగా కృషీ చెయ్యాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి



**పలమనేరు, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** పలమనేరు శాసనసభ్యులు ఎన్.అమరనాథ రెడ్డి చేతుల మీదుగా బైరెడ్డిపల్లి మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. బైరెడ్డిపల్లి పంచాయతీలోని చీలంపల్లెలో గోకులం(పశువుల) షెడ్ ను మొదట ఆయన ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలో వోల్టేజ్ సమస్య పరిష్కారంలో భాగంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్ ను అదేవిధంగా ఎన్టీఆర్ సుజల స్రవంతి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు కొత్త పింఛన్ లను పంపిణి చేసారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని అన్ని వార్డులను పరిశీలించి త్వరలో ఏర్పాటు చేయనున్న మెటర్నిటీ వార్డు కు సంబంధించి పలు సూచనలు, సలహాలను అందించారు. ఈ కార్యక్రమాలలో పలు శాఖ అధికారులతో పాటు బైరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామసభల ద్వారా.. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గుర్తించాలి

- ఇండ్లులేని పేదలందరికి వెంటనే ఇండ్లు మంజూరి చేయాలి
- సిపిఎం వలిగొండ పట్టణ కమిటి డిమాండ్



**వలిగొండ, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను గ్రామసభల ద్వారానే గుర్తించాలని ఇండ్లు లేని పేదలందరికీ వెంటనే ఇండ్లను మంజూరు చేయాలని ఇండ్ల మంజూరిలో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకతను పాటించాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ డిమాండ్ చేశారు. మంగళవారం వలిగొండ పట్టణంలోని సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో అనేకమంది పేదలకు ఇండ్లు లేక సంవత్సరాల కొద్దీ అద్దె ఇళ్లలో నివాసం గడుపుతున్నారని వారందరికీ ప్రభుత్వం వెంటనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామసభ నిర్వహించి గ్రామసభలో ఎంపిక చేయాలని ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా నిరుపేదలకు లబ్ధి చేకూరే విధంగా పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. పట్టణంలో నిలిపివేసిన రోడ్డు వెడల్పు పనులను వెంటనే ప్రారంభించి డివైడర్స్ ను ఏర్పాటు చేయాలని నాణ్యత ప్రమాణాలు పాటించకుండా సీసీ రోడ్లను నిర్మాణం చేయడం వల్ల సంవత్సరం గడవకముందే రోడ్లు పగుళ్లు ఏర్పడ్డాయని నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్ పై ఉదాసీనంగా వివరించిన మండల అధికారులపై చర్యలు తీసుకోవాలని పట్టణంలో మిగిలిపోయిన సిసి రోడ్లను పూర్తిచేయాలని 65 సంవత్సరాల నిండి అర్హులైన వారందరికీ పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి నానంచర్ల రమేష్, నాయకులు కొండూరు సత్తయ్య, వేముల లక్ష్మయ్య, ధ్యానబోయిన యాదగిరి, అండమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రాష్ట్ర నేత జగన్నాథంకు మిత్రబృందం సన్మానం



**తిరుపతి, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర బీసీ ప్రధాన కార్యదర్శి పదవీ బాధ్యతలు చేపట్టిన వేలూరు జగన్నాథం, బీసీ జిల్లా అధికార ప్రతినిధిగా కొండా రామారావుకు తన మిత్రబృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా అభయ హస్త గోవింద సేవా మండలి అధ్యక్షులు చంద్రమౌళి, పతాంజలి యోగ గురువు ప్రభాకర్, సంకల్ప హాస్పిటల్ డాక్టర్ బండ్ల సోమేశ్వర్, దుశ్యాల వాళ్ళు కప్పి పుష్ప గుచ్ఛని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో శక్తికి మించి శ్రమించారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి తను పడ్డ కష్టాన్ని గుర్తు చేశారు. అలాగే పార్కులోని మూగజీవులకు ప్రతిరోజు ఆహారం అందించడం వాకర్స్ కు నీటిని అందుబాటులో ఉంచడం అలాగే ప్రతి శనివారం పార్క్ పక్కన పేదవారికి అన్నదానం ఇలా చెప్పుకుంటూ పోతే పలు సేవా కార్యక్రమాలలో తమ బాధ్యత అని ఆదుకునే అతను జగన్నాథం అని అభయాస్త గోవింద సేవా మండలి అధ్యక్షులు చంద్రమౌళి, సంకల్ప హాస్పిటల్ డాక్టర్ బండ్ల సోమేశ్వర్ కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో మిత్ర బృందం చంద్రారెడ్డి, పనబకం సురేష్, ఆర్టిస్ట్ చంద్రబాబు, పాకాల కృష్ణమూర్తి, ఎం.శివాజీ, సుబ్రహ్మణ్యం సుబ్బు, యువరాజు, అశోక్, సన్నీ, చరణ్, సాయి,రోహిత్, కామేశ్వరమ్మ, హేమావతి, శ్వేత, లక్ష్మి, స్రవంతి, షణ్ముఖ ప్రియలు పాల్గొన్నారు.



పోచారం మున్సిపాలిటీ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచారం మున్సిపాలిటీలో ఉన్నటువంటి యువజన సంఘాల నాయకులు ప్రజలు అందరూ శాంతియుతంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని కోరారు.

*-ఘట్ కేసర్, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):*

# పంట పొలాలను పరిశీలించిన అధికారులు



**బెల్లంకొండ, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** మండలంలోని వన్నాయపాలెంలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పల్నాడు జిల్లా జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త మద్ది నగేష్ పాలుగొని వేరు శనగ,కంది,మిరప పంట పొలాలను పరిశీలించడం అయినది. కందిలో మారుక పురుగు ఆశించి ఆకులను పూతలను,కాయలను బూజుతో కలిపి పత్ర హరితం, పూత, గింజలు తిని నష్ట పరస్తున్నది. శనగపచ్చ పురుగు ఆశించి కంది కాయలకు రంధ్రాలు వేసి గింజలు తిని నష్టం కలుగజేయుచున్నది,తామర పురుగు కూడా కని పిస్తున్నది. నివారణకు గాను స్పైనోసాడ్ 60మిలీ ఎకరాకు చొప్పున పిచికారి చేయవలసినదిగా సూచించడం అయినది. కందిలో కాయ ఈగ పిందె దశలో గుడ్లు పెట్టి,గుడ్లు పొదిగి మాగట్ దశలు గింజలకు నష్టం కలుగజేసి కాయకు రంధ్రం చేసుకొని తల్లి ఈగ బయటకు వచును నివారణకు గాను అలాంటో160 మి లీ ఎకరాకు చొప్పున పిచికారీ చేసుకోవలసిందిగా తెలిపినారు. క్రోసూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి.హనుమంతరావు వేరు శనగ పంటను పరిశీలించి వేరుశనగ నాటిన నెలరోజులకు పూతకు వస్తున్నది. పూత దశలో జిప్సమ్ 200 కేజీ లు ఎకరాకు చొప్పున వేసి నీరు పెట్టిన ఊడలు దిగే సామర్థ్యం, కాయ పెంకు కట్టి, నూనె శాతం పెరిగి నాణ్యమైన అధిక దిగుబడులు పొందవచ్చునితెలిపినారు. మిరపలో జెమిని వైరస్ వ్యాప్తి కరకమైన తెల్ల దోమ నివారణకు వేప సంబంధిత ఉత్పత్తులు వాడాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి డి క్రిష్ణయ్య,గ్రామ ఉద్యాన సహాయకులు మణికంఠ రైతులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన తహసిల్దార్



**టేకులసోమారం, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రభుత్వం అందించే మేను ప్రకారం సరిగా నడుస్తున్నదా లేదా శుభ్రతను పరిశీలించి విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేస్తున్న మండల తహసిల్దార్ పి.శ్రీనివాస్ రెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అందించవలసిన భోజనాన్ని సూచి శుభ్రతతో విద్యార్థులకు అందించాలని ప్రభుత్వం అందిస్తున్న మేను ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలు అందించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సహస్ర ఫౌండేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని కరీమాబాద్ లో సహస్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు పోతరాజు రాకేష్, పత్తేపు ప్రవీణ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరపు క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకలితో ఉన్న పేదలను చేరదీసి వారికి భోజన సదుపాయం, చలితో అలమటిస్తున్న పేదలకు దుప్పట్ల పంపిణీ మొదలగు సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఫౌండేషన్ క్యాలెండర్ ను మంగళవారం హరిహరపుత్ర అయ్యప్ప భక్తమండలి గురు స్వామి కదారి కుమార్, శిష్య బృందం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కుటీర స్వాములు గాలి రాజ్ కుమార్ గుజ్జ శ్రీను ముత్యం రాజు గాలి రజినీకాంత్ ఒంటెల నరేష్ జిర్ర వంశీకృష్ణ జక్కుల శివశంకర్ మట్టేవాడ వంశీ. గుజ్జ స్వామి దార బోయిన ప్రకాష్ గరిగే యుగంధర్ నీలం భార్గవ్ ప్రతాప్ రేవంత్ ముత్యం భరత్ చిట్టి మల్ల వివేక్, శ్రీరామోజు క్రాంతి మొదలగు స్వాములు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

## ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొ.రామచంద్రయ్య




**వికారాబాద్, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి, సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడానికి ఆరోగ్య పద్ధతులను పాటించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రామచంద్రయ్య వెల్లడించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రామచంద్రయ్య మాట్లాడుతూ ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించడానికి ప్రతి ఒక్కరు అలవాటు పడాలని కోరారు. పోషక విలువలు కలిగిన ఆహారం భుజించడం, ప్రతినిత్యం వ్యాయామం చేయడం, సమయాను సారంగా నిద్రించడం, ఒత్తిడికి గురి కాకుండా చూసుకోవడం జీవన విధానంలో ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని హితవు పలికారు. ఆరోగ్య నియమావళిని అనుసరించి అవగాహన కలిగి ఉండడం శ్రేయస్కరమని వెల్లడించారు. నూతన సంవత్సరమును పురస్కరించుకుని ఆసుపత్రి డాక్టర్లకు, వైద్య సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

# జడ్పీహెచ్ఎస్ నుండి అంతర్జాతీయ పరిశోధనల దాకా..

- యువతకు స్ఫూర్తిదాయకంగా విజయవంతమైన ప్రయాణం
- డాక్టర్.శ్రీనివాస్ బెదురు

**ముస్తాబాద్, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో చదివిన విద్యార్థి అంతర్జాతీయ పరిశోధనల వైపు ఎలా వెళ్లాడు. అతని ప్రయాణం ఎలా కొనసాగింది. డాక్టరేట్ సాధించుకున్న బెదురు శ్రీనివాస్, అతని ప్రయాణం ఎలా మొదలైందో తెలుసుకుందాం. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన బెదురు నర్సయ్య,లక్ష్మీల కుమారుడు బెదురు శ్రీనివాస్. అతని కుటుంబం వ్యవసాయ కుటుంబం కావడంతో చిన్నప్పటినుండి తండ్రికి వ్యవసాయ పనులలో సాయం చేస్తూ అదే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువు కొనసాగించాడు. చదువు మీద ఉన్న ఆసక్తితో 2006 సంవత్సరంలో గూడెం ప్రభుత్వ పాఠశాల నుండి మొట్టమొదటిసారిగా పదవ తరగతి ఫలితాల్లో 510 మార్కులు సాధించి గూడెం గ్రామానికి గుర్తింపు తీసుకువచ్చాడు. అదే స్ఫూర్తితో 2006వ సంవత్సరం సిరిసిల్లలోని వివేకవర్ధిని జూనియర్ కళాశాలలో బి.జెడ్.సి. లో చేరి తాటికొండ శ్రీనివాస్ ప్రోత్సాహంతో రసాయన శాస్త్రంలో మక్కువ పెంచుకొని 2008వ సంవత్సరంలో 907 మార్కులు సాధించి జిల్లా ప్రథమ ర్యాంకు సాధించి కెసిఆర్ చేతుల మీదుగా సన్మానం పొందాడు. 2011వ సంవత్సరం బ్రిలియంట్ డిగ్రీ కళాశాల నుండి బీఎస్సీ (బి.టి.బి.సి.) లో జిల్లా ప్రథమ ర్యాంకు సాధించాడు. అక్కడ పరిచయమైన ఉపాధ్యాయుడు అనిల్ కుమార్ సహకారంతో హైదరాబాదులోని కెమ్ బయోసిస్ కోచింగ్ సెంటర్లో ఎమ్మెస్సీ కెమిస్ట్రీ ఎంట్రన్స్ లో షార్ట్ టర్మ్ కోచింగ్ తీసుకొని అదే సంవత్సరం 2011 ఫలితాలలో ఉస్మానియా యూనివర్సిటీలో స్టేట్ 55వ ర్యాంకు సాధించి క్యాంపస్లో సీటు సాధించాడు. 2013వ సంవత్సరం ఉస్మానియా యూనివర్సిటీ నుండి రసాయన శాస్త్రంలో ఎమ్మెస్సీ పూర్తి చేసి 'సి.ఎస్.ఐ.ఆర్-యు.జి.సి-నెట్' కెమికల్ సైన్స్ పరీక్షలకు సిద్ధమై మే నెలలో పరీక్ష రాసి 'జి. వి.కే. బయో' ఫార్మాస్యూటికల్ కంపెనీలో ట్రైనీ కెమిస్ట్ గా జాయిన్ అయ్యి అదే సంవత్సరం 'సి.ఎస్.ఐ.ఆర్.-యు.జి.సి-నెట్' ఫలితాలలో జాతీయ 72వ ర్యాంకు సాధించి జేఆర్ఎఫ్ ఫెలోషిప్ గెలుచుకున్నారు. జి.వి.కె. బయోలో జాబ్‌మానేసి డిసెంబర్ 2013వ సంవత్సరంలో 'సి.ఎస్.ఐ.ఆర్.-ఐ.ఐ.సి.టి.' లో డాక్టర్ డీ.కే. మోహపాత్ర దగ్గర పీహెచ్డీ లో జాయిన్ అయ్యారు. డాక్టర్ డీ.కే. మోహపాత్ర నేతృత్వంలో క్యాన్సర్ వ్యాధులకు సంబంధించిన పరిశోధనలు చేసి అంతర్జాతీయ స్థాయిలో జర్నల్స్ ప్రచురించాడు. 2020 వ సంవత్సరం కోవిడ్ లాక్ డౌన్లో తన పీహెచ్డీ పరిశోధన థీసిస్ రాయడం ప్రారంభించి క్యూరియా గ్లోబల్ ఫార్మసిటికల్ కంపెనీలో 'సీనియర్ రీసెర్చ్ అసోసియేట్ (ఎస్.ఆర్.ఏ.)' గా జాయిన్ అయ్యారు. ఈ సమయంలోనే 2021లో ఏప్రిల్ లో "స్టీరియో సెలెక్టివ్ సింథసిస్ ఆఫ్ సిస్ అండ్ ట్రాన్స్ 2,6 డై సబిట్యూట్డ్, టెట్రాహైడ్రోపైరన్స్ సింథసిస్ ఆఫ్ (ం) మ్యూకోనిన్ అండ్ డిప్లోపైరన్ అనే అంశం మీద థీసిస్ సబ్మిట్ చేసి సెప్టెంబర్ నెలలో డాక్టర్ శ్రీనివాస్ బెదురుగా పీహెచ్డీ పట్టాని సాధించుకున్నారు. అదే సమయంలో యు.ఎస్.ఏ లోని ప్రతిష్ఠాత్మకమైన డెన్వర్ యూనివర్సిటీ" కి చెందిన డాక్టర్ ఆండ్రీ కూతటేలాడజ్ నుండి "పోస్ట్ డాక్టరల్ పరిశోధనల" కోసం ఆహ్వానం అందుకున్నారు. 2021 డిసెంబర్లో క్యూరియా నుండి రాజీనామా చేసి 2022 జనవరిలో డెన్వర్ యూనివర్సిటీలో పోస్ట్ డాక్టరల్ రీసెర్చ్ అసోసియేట్ గా జాయిన్ అయ్యారు. 2022 నుండి నేటి వరకు డాక్టర్ కె. నేతృత్వంలో ఫోటోకెమిస్ట్రీలో క్యాన్సర్/హెచ్ఐవి వ్యాధులకు సంభందించిన పరిశోధనాలు కొనసాగిస్తు ఇప్పటికే 2 అంతర్జాతీయ పత్రికలు ప్రచురించాడు. తన భార్య అనుజ్ఞ కూడా అక్కడే డెన్వర్ యూనివర్సిటీలో టీచర్ గా పని చేస్తుంది. తన కూతుర్లు అవ్యయ (7) అన్విక (4) అక్కడే తమ విద్యను కొనసాగిస్తున్నారు. అనంతరం డాక్టర్ శ్రీనివాస్ బెదురు మాట్లాడుతూ ఇంతటి విజయవంతమైన ప్రయాణంలో తనకు అన్ని విధాలుగా సహకరించిన తాటికొండ శ్రీనివాస్, అనిల్ కుమార్ మాదాడి, శ్యామ్ కుమార్ ఈసరి, నరేష్ గంగమద్రి, సీఐ మల్లేశం దగ్గు, డాక్టర్ మల్లేశం బైతి, డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి దేప, తన స్నేహితులు కుటుంబానికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఇంతటి స్ఫూర్తిదాయకమైన ప్రయాణం, విజయ యాత్ర ఇంకెన్నో మైలురాళ్లు దాటి మరింత మందికి స్ఫూర్తిగా నిలవాలని కోరుకుందాం. గూడెం గ్రామ మాజీ సర్పంచ్ సరిత మా గూడెం గ్రామం పాఠశాలలో చదివి అంతర్జాతీయ పరిశోధనల దాకా వెళ్లిన డాక్టర్ బెదురు శ్రీనివాస్ విజయవంతమైన ప్రయాణం మరెంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని కోరుకుంటున్నారు. ఇలాగే ఎంతోమంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని మనసారా మా గూడెం గ్రామం నుండి కోరుకుంటున్నాం. గూడెం గ్రామ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.రాజేశ్వరి పాఠశాలలో చదివి పోస్ట్‌డాక్టోరల్ పరిశోధనలు చేస్తున్నందుకు మనస్ఫూర్తిగా అభినందించారు. మా పాఠశాలలో 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించే మొదటి విద్యార్థి కి 10 వేలు, రెండవ విద్యార్థి ఐదు వేల చొప్పున ప్రతి సంవత్సరం అందజేస్తానని తెలపడాన్ని మా పాఠశాల తరుపున ఆనందం వ్యక్తం చేస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఎంతమందికి ఇది స్ఫూర్తిదాయకం.



# ఎమ్మెల్యే అమర్ ను సన్మానించిన పూతలపట్టు ఎమ్మెల్యే




**పలమనేరు, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డిని పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే మురళీమోహన్ మంగళవారం కలిసి పార్టీ కార్యాలయంలో కలిసి సన్మానించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేసి ఆయన్ను సన్మానించారు. ఈ సందర్భంగా కాణిపాక వరసిద్ధి వినాయకుని దర్శనానికై విచ్చేసి ప్రత్యేక పూజలో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పూతలపట్టు నియోజకవర్గం నాయకులు వెంకటేష్ చౌదరి, పలమనేరు సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వీ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈ ఓపిఆర్ డి పదవి విరమణ



**బెల్లంకొండ, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** పీహెచ్ఎన్ గుడిపూడి రాణి ఉద్యోగ విరమణ అభినందన సభ అత్యంత వైభవంగా నిర్వహించారు. బెల్లంకొండ మండలంలోని చంద్రాజుపాలెం గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఉద్యోగ విరమణ అభినందన సభ వైద్యాధికారి కె.వి.కోటేశ్వరరావు సారథ్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సహవుద్యోగులు మాట్లాడుతూ వైద్య సేవలలో వారు చేసిన సేవలు మరువలేనివని నిరాడంబరంగా ఒడిదుడుకులు లేకుండా చిరునవ్వుతో 34 సంవత్సరాలు అంకితభావంతో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి నేడు ఉద్యోగ విరమణలో తీపి జ్ఞాపకాలను గుర్తు చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బొకేలు అందించి పూలమాలలతో పలువురు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది గతంలో పనిచేసిన వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో డీఎస్పీ ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు



**జగిత్యాల, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లో సీఐ సూరం వేణు గోపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు ముమ్మర తనిఖీల ను ఆయన పరిశీలించారు. వీలైనంతవరకు ప్రజలు తమ ఇండ్ల లోనే న్యూ ఇయర్ సెలబ్రేషన్ చేసుకోవాలని సూచించారు. రోడ్ల పైకి డ్రంక్ అండ్ డ్రైవ్ రాష్ డ్రైవింగ్ వంటివి చేయకూడదని హెచ్చరించారు. ప్రశాంతమైన వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరిగేందుకు వెహికల్ చెకింగ్ తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తూ న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని కోరారు.

# వేములవాడలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



**వేములవాడ, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** వేములవాడ పట్టణం లో డిసెంబర్ 31 సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పలు మెయిన్ రొడ్డులలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరిక్షలు నిర్వహించిన సీఐ వీరప్రసాద్ వాహన తనిఖీలు చేస్తుండగా పత్రాలు లేని కొన్ని వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో పట్టణ తనిఖీల్లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ లో సి ఐ వీరప్రసాద్ తో పాటు ట్రాఫిక్ ఎస్ఐ రాజు, సిబ్బంది ఉన్నారు.

# రాజన్న ఆలయ హుండీ లెక్కింపు



**వేములవాడ, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** దక్షిణ కాశి వేములవాడ శ్రీరాజ రాజేశ్వర స్వామి వారి హుండీ లెక్కించగా రూ.కోటి, 27లక్షల, 46 వేల, 977 రూపాయలు. (1,27,46,977, రూపాయలు) బంగారం 395 గ్రాముల వెండి 8 కిలోల 100 గ్రాములు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. హుండీ లెక్కింపులో కార్య నిర్వహణాధికారి వినోద్ రెడ్డి, ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ ఏ ఈ ఓ లు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎస్పీఎఫ్, హెూమ్ గార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు. ఇట్టి హుండీ కౌంటింగ్ నందు రాజ రాజేశ్వర సేవా సమితి వారు హుండీ లెక్కింపు లో పాల్గొన్నారు.

# ఆటోనగర్ పారిశ్రామిక వాడను పరిశుభ్రంగా ఉంచండి

## నోటీసులు జారీ చేసిన కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** నగరంలోని ఆటోనగర్ కి పక్కన ఉన్న ఇండస్ట్రియల్ ఏరియాను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దుకాణదారులను నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశించారు. మంగళవారం ఆటోనగర్ ఇండస్ట్రియల్ ఏరియా,జీవకోన ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు,రోడ్లపై గుంతలు పూడ్చే విధానాన్ని ఆరోగ్య శాఖ, ఇంజినీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. ఆటోనగర్ ఇండస్ట్రియల్ ఏరియా లో రోడ్లపై పక్కన ఎక్కడపడితే అక్కడ వ్యర్థాలు, ట్యార్లు పడేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీఐఐసీ వారికి నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే వారి వారి దుకాణాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలని అధికారులకు చెప్పారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇండస్ట్రియల్ ఏరియా లో ఆపరిశుభ్రతపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తుండడంతో అధికారులతో కలసి పరిశీలించామని అన్నారు. ఎక్కడపడితే అక్కడ టైర్లు, వ్యర్థాలు వేయడంతో అపరిశుభ్రంగా ఉందన్నారు. ఈ ఏరియా నగరపాలక సంస్థ పరిధిలో ఉన్నా ఏపీఐఐసీ కి చెందినదని అన్నారు.కాబట్టి తాము పారిశుద్ధ్య పనులు చేసేందుకు,వారు మనకు యూజర్ చార్జీలు చేస్తే పారిశుద్ధ్య పనులు చేయడం జరుగుతుందని అన్నారు. అయితే ఇక్కడ అపరిశుభ్రత వలన ఆటోనగర్ వాసులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజల నుండి ఫిర్యాదులు కూడా ఎక్కువగా వస్తున్నాయని అన్నారు. గతంలో ఒక సారి నోటీసులు ఇచ్చినా సరైన స్పందన లేకపోవడంతో తిరిగి నోటీసులు ఇవ్వాలని అధికారులను ఆదేశించామని అన్నారు. అలాగే ఏపీఐఐసీ, దుకానదారులతో త్వరలోనే సమావేశం నిర్వహించి, పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టేందుకు చర్యలు చేపడతామని అన్నారు. జీవకొనలో రోడ్లపై గుంతలు ఎక్కువగా ఉండడంతో పరిశీలించాలని అన్నారు. నగరంలో 895 గుంతలను గుర్తించి, పూడిక పనులు చేస్తున్నామని అన్నారు.వర్షాల వలన కూడా ఏర్పడిన గుంతలు పూడ్చుతున్నామని అన్నారు. ప్రజలు చెత్తను కాలువల్లో వేయకుండా మీ వద్దకు వచ్చే మా సిబ్బందికి అందించి నగర శుభ్రతకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కమిషనర్ వెంట కార్పొరేటర్ అన్నా అనిత, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ.రమణ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్,డిఏసిపి బాలాజీ, సర్వేయర్ కోటేశ్వర రావు శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు పాల్గొన్నారు.

# చిగురువాడలో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



చంద్రగిరి, డిసెంబర్ 31 (నిఘా న్యూస్): జనవరి 1వ తేదీన ఇవ్వవలసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ను ఒకరోజు ముందుగానే అవ్వ,తాత, వికలాంగులకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా తిరుపతి రూరల్ మండలం చిగురువాడ పంచాయతీలో కూటమి పార్టీ మండల నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జనవరి 1వ తేదీన నూతన సంవత్సరం సెలవు కావడంతో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు కూటమి ప్రభుత్వం ఒక్క రోజు ముందే డిసెంబర్ 31వ తేదీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ 100 శాతం పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. పెన్షన్ దారులు ఇంటి వద్దనే ఉండి పెన్షన్ తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కోరారు. ప్రజల కష్టాలను, సమస్యలు తెలిసినవారు కాబట్టే మా పెద్దాయన చంద్రబాబు ఒక్క రోజు ముందు పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తాననిచంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు ఇంటి స్థలం మంజూరు




- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే
- ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన బాధితులు..

పలమనేరు, డిసెంబర్ 31 (నిఘా న్యూస్): ఒంటరి ఏనుగు దాడిలో ఇల్లు ధ్వంసమై నష్టపోయిన బాధితులకు ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి చొరవతో ఇంటి స్థలం మంజూరైంది. గంగవరం మండలం బండమీద జరావారి పల్లికి చెందిన రెడ్డప్ప,గౌరమ్మ దంపతులు గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో తమ పంట పొలాల వద్దే ఇల్లు నిర్మించుకొని జీవిస్తున్నారు. ఇలా ఉండగా పది రోజుల క్రితం ఒంటరి మదపుటేనుగు ఇంటిపై దాడి చేసి ధ్వంసం చేసింది. దీంతో భయభ్రాంతులకు గురైన బాధితులు తమకు గ్రామంలో ఇంటి స్థలం మంజూరు చేయాలని ఎమ్మెల్యేను ఆశ్రయించారు. దీనిపై తక్షణం స్పందించిన ఆయన బాధితులకు వారి స్వగ్రామంలోనే ఇంటి స్థలం ఇవ్వాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. దీంతో బాధితులకు ఇంటి స్థలం మంజూరైంది. ఇందుకు సంబంధించిన పట్టాను ఎమ్మెల్యే మంగళవారం బాధితులకు అందజేశారు. మరోవైపు ఇంటిని సైతం మంజూరు చేయించి పక్క గృహాన్ని నిర్మించి ఇస్తామని ఆయన వారికి హామీ ఇచ్చారు. పది రోజులలో ఇంటి స్థలాన్ని మరియు ఇంటిని మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు ఈ సందర్భంగా వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి, కీలపట్ల సర్పంచ్ చంద్రశేఖర్ నాయకులు,గ్రామస్తులు ఉన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన




**కోరుట్ల, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** వేములవాడ పట్టణంలో కోరుట్ల బస్టాండ్ వద్ద ట్రాఫిక్ రూల్స్ పై స్కిట్ ప్రదర్శన చేసిన శ్రీ చైతన్య విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఇకార్యక్రమం చేపట్టినట్లు స్కూల్ యాజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐవీరప్రసాద్ మరియుట్రాఫిక్ఎస్ఐరాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా సిఐ వీరప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ట్రఫికు నిబంధనలపై కార్యక్రమాలు నిర్మావహించడం అభినందనీయమని అన్నారు. వాహనాలు నడిపేవారు హెల్మెట్ తప్పని సరిగా పెట్టుకొని జాగ్రత్తగా నడపాలని, ముఖ్యంగా తల్లి తండ్రులు చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని ఇస్తే ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు. వాహనాలు నడిపేవారు మద్యపానం మత్తు పదర్తలు సేవించి తే అనర్తలు జరిగి కుటుంబం అనాధ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ రాజు స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

# మంత్రి ని కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే



**జగిత్యాల, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** రోడ్డు భవనాలు శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ని వారి నివాసం లో కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ జగిత్యాల నియోజకవర్గం లో రహదారులు,బ్రిడ్జి ల నిర్మాణం కోసం 44 కోట్లకు ప్రతిపాదనలు ఇవ్వడం జరిగింది.గోవింద్ పల్లి బ్రిడ్జి,నర్సింగాపూర్ బ్రిడ్జి,హనుమాజీ పెట్, లచ్చక్క పెట్, సంఘం పల్లి బ్రిడ్జి లు, ఇతర రహదారులు నిర్మాణం కోసం 44 కోట్ల నిధుల మంజూరుకు కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి వచ్చే బడ్జెట్ లో ప్రతిపాధనలు ప్రవేశపెట్టి నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

# డోర్నకల్ నూతన సంవత్సర వేడుకలు



**డోర్నకల్, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** నూతన సంవత్సర వేడుకలను యాదవ్ నగర్ 13వ వార్డు అధ్యక్షుడు వీరవైన ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో బానసంచి కాలు పేర్చి కేకులు కట్ చేసుకుని సంబరాలు జరిపారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని 13వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు వీరబోయిన ఉపేందర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యూ ఇయర్ వేడుకలకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుమేర్ జైన్. ఉపాధ్యక్షుడు ఎల్లాల హరికృష్ణ. కాంగ్రెస్ నాయకులు మాదా శ్రీనివాస్. శీలం శ్రీనివాస్. దాసరి నాని పాల్గొన్నారు. పాత సంవత్సర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ నూతన సంవత్సరం 2025 లో సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో పట్టణ ప్రజలు 13వ వార్డు ప్రజలు ఉండాలని కోరారు. న్యూ ఇయర్ వేడుకల సంబరాలను యూత్ నాయకులు సుధాకర్ వెల్లబోయిన యాకయ్య ఎల్లాల శివ వీరబోయిన రాజు సురేష్ భాష పాల్గొన్నారు.

# పండగలా పెన్షన్ పంపిణీ



**బెల్లంకొండ, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** నూతన సంవత్సరానికి ముందు రోజే పింఛన్ల పంపిణీ చేయడంతో ఎంతో సంతోషదాయకం తెలుగుదేశం పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజా గంగారావు నూతన సంవత్సరాన్ని అందరూ సంతోషంగా జరుపుకోవాలని నారా చంద్రబాబునాయుడు ఒకరోజు ముందుగానే అవతాతలకు వితంతులకు ఒంటరి మహిళలకు దివ్యాంగులకు పెన్షన్లు పంపిణీ చేయడం ఎంతో సంతోషం దాయకమని బెల్లంకొండ మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు అన్నారు. తెల్లవారు జామున సచివాలయ సిబ్బందితో పెన్షన్ దారుల ఇంటివద్దకు వెళ్లి అందజేయడం చాలా ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ కి బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు కృతజ్ఞతలు తెలిపారు.

# సాయివర్ధన్ కుటుంబానికి ఔట్సోర్సింగ్ ఉద్యోగం



**మధిర, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామ సమీపంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న మాడుగుల సాయివర్ధన్ సోమవారం రాత్రి ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఈ ఘటనపై విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు మృతుడి కుటుంబానికి న్యాయం జరగాలని కళాశాల ఎదుట బైఠాయించి ధర్నా చేశారు.కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, రూ.50 లక్షల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. దింతో ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్ ఖాన్ తో మాట్లాడి కుటుంబంలో ఒకరికి ఔట్సోర్సింగ్ ఉద్యోగం కల్పిస్తామని, ఎక్స్ గ్రేషియా కలెక్టర్ ప్రకటిస్తారని తెలిపారు.దాంతో ఆందోళన విరమించారు.ఈ కార్యక్రమంలో వైరా ఏసీపీ రెహమాన్,మధిర తహశిల్దార్ రాళ్లబండి రాంబాబు,సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.మధు,రూరల్ ఎస్ ఐ బి.లక్ష్మీ భార్గవి పాల్గొన్నారు.

## బోడుప్పల్ మేయర్ దర్శకత్వంలో..

# ప్రభుత్వ భూముల కబ్జా



### ప్రభుత్వ స్థలాల కబ్జాపై హైడ్రా కమిషనర్ కు బోడుప్పల్ అఖిలపక్ష కమిటీ నేతల ఫిర్యాదు

**బోడుప్పల్, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12, వ13,వ డివిజన్లలో గౌతమ్ నగర్, దేవేందర్ నగర్, రాజీవ్ నగర్ కాలనీ, అంబేద్కర్ నగర్ ఫేస్ త్రీ ,కాలనీ లో ప్రభుత్వ స్థలం సర్వేనెంబర్ 63/1, 63/26 నుండి 63/38 వరకు గల ఈ భూమిపై బోడుప్పల్ అఖిలపక్ష కమిటీ అధ్యక్షులు వై.బాలరాజ్ గౌడ్, ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేయడం మంగళవారం మేడిపల్లి తాహాసిల్దార్ హాసినాకి, బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్కి, రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వై. బాలరాజ్ గౌడ్, మాట్లాడుతూ.బోగస్ పత్రాలతో ప్రభుత్వం స్థలంలో మాయం చేస్తున్నారు. రాష్ట్రం మొత్తం ప్రభుత్వ భూమిని కాపాడాలని సీఎం రేవంత్ రెడ్డి, అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇక్కడ అధికార పార్టీ నాయకులు స్వేచ్ఛగా దర్జాగా కబ్జాలు చేస్తుంటే, ఇక్కడ అధికారులు మాటుకు చూసి చూడనట్లుగా, కాంగ్రెస్ పార్టీ దళారులు దగ్గర లావాదేవులు తీసుకుంటూ భూ కబ్జాదారుల పై చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారు.

కొంతమంది అధికార పార్టీ నాయకులు అనుచరులతో ప్రభుత్వ భూమిని అమ్ముకుంటున్నారు. ప్రభుత్వ భూమిలో రోజుకోచోట కబ్జాలు చేస్తూ నిర్మాణాలు చేసుకుంటూ కోట్లకు పడిగెత్తుతున్నారు. ఇక్కడ ఎలాంటి చర్యలు ఉండవు ప్రశ్నించిన వారిపై తిరుగుబాటు చేయిస్తుంటారు. బోడుప్పల్ పాలకవర్గం గత మూడు నెలల క్రింద అధికార కాంగ్రెస్ పార్టీగా మేయర్ తోటకూర



అజయ్ యాదవ్, ఆధ్వర్యంలో పాలకవర్గం ఏర్పడి మూడు నెలలు గడుస్తుంది. ఈ మూడు నెలల్లో చివరి ఈ నెల ఉన్నందున ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు సుమారు మూడు కోట్ల విలువచేసే ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తున్నారు. గతంలో ఎన్నోసార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. అయినా చూచి చూడనట్లుగా అక్రమ నిర్మాణాలను తొలగించినారు. ఇప్పుడు ఏకంగా సుమారు 1200 గజాలకు అక్కడక్కడ కాలి స్థలాల్లో పూర్తిగా కబ్జా చేసుకుని కోట్లకు పడిగెత్తుతామని ప్రయత్నాలు చేస్తున్నారు. అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ ప్రధాన కార్యదర్శి చీరాల జంగయ్య, సలహాదారులు ఏనుగుల లక్ష్మయ్య, సాయినీ అమృతం, రాపోలు శంకరయ్య, తలారి కృష్ణ యాదవ్, రాపోలు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

---



రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ని హైదరాబాద్ లోని తన నివాసంలో మంగళవారం కలిసి కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ కు ఎస్‌డిఎఫ్ (స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్)ను ఇవ్వాలని కోరిన కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్.

– హైదరాబాద్, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):



తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీ చెందిన వ్యాపారవేత్త కూరపాటి సుధాకర్ చౌదరి స్వగృహంలో తమిళనాడు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి గాంధీని మర్యాదపూర్వకంగా కలిసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని. అనంతరం పలు విషయాలపై ఇరువురు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

– తిరుపతి, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):

---

## టెక్కలిలో 465 కోట్లతో ఇంటింటికి మంచినీరు

### నందిగాం మండలంలో పింఛన్ల పంపిణీ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర మంత్రులు



శ్రీకాకుళం, డిసెంబరు 31 (నిఘా న్యూస్): తెలుగు ప్రజల నూతన సంవత్సరం ఉగాది నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చెప్పారు.నందిగాం మండలం దీనబంధుపురం గ్రామంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో కలిసి మంగళవారం ఆయన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమని,వారి జీవన ప్రమాణాల పెంపునకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలోని తమ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని చెప్పారు.శ్రీకాకుళం జిల్లాలో వలసల నివారణ లక్ష్యంగా పనిచేస్తున్నామని,రోడ్డు,రైలు, జల,వాయు మార్గాలలో జిల్లాకు కనెక్టివిటీని పెంచి అన్ని రంగాల్లోనూ ముఖ్యంగా పారిశ్రామిక రంగంలో అభివృద్ధిని సాధించి జిల్లాను అత్యున్నత స్థానంలో నిలబెట్టడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరు నెలల్లోనే 1వ తేదీనే పెన్షన్లు ఇస్తున్నామని, అన్న క్యాంటీన్లు పునరుద్ధరించడం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మెగా డీఎస్సీ లాంటి ఎన్నో నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. ప్రజాసేవయే పరమావధిగా పనిచేసిన ఎర్రన్నాయుడు ఆశయ సాధన కోసం తమ కుటుంబం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని రామ్మోహన్ నాయుడు అన్నారు.

**రూ.465 కోట్ల ఖర్చుతో ఇంటింటికి మంచినీరు**

అంతకుముందు బాబాయ్, అబ్బాయి ఇద్దరూ కలిసి పెద్ద తామరపల్లి కూడలి నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ మధ్యలో నవగం వద్ద రూ.8.50 లక్షలతో, కల్లాడ వద్ద రూ.4.50 లక్షలతో నిర్మిస్తున్న కల్వర్టుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ పింఛన్ల పెంపుతో గ్రామాల్లో పండగ వాతావరణం కనిపిస్తోందని, జనవరి 1న నూతన5 సంవత్సర వేడుకలకు ఇబ్బంది రాకూడదని ఒక్కరోజు ముందుగానే పెన్షన్లను పంపిణీ చేస్తున్న ప్రభుత్వంహి తమదని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ కింజరాపు హరిప్రసాద్, పినకాన అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

---

## ప్రపంచ నాయకత్వం కోసం.. పునాదులు వేస్తున్న బిజెపి

- చైనా కంటే కూడ భారత దేశంలో మేధో శక్తి ఎక్కువ
- భారతదేశం ఇప్పుడు ప్రపంచ మూడవ పవర్ ఫుల్ దేశం
- దేవ్స్ హెూమియో మెడికల్ కాలేజీ వార్షికోత్సవంలో ఎంపీ ఈటల



**కాప్రా, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** రాజకీయంగా, ఆర్థికంగా, మేదోసంపత్తిలో, మిలిటరీలో అమెరికా, చైనా తర్వాత భారతదేశం మూడవ స్థానాన్ని సంతరించుకుందని మల్కాజిగిరి నియోజక వర్గం ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. దేవ్స్ హెూమియో మెడికల్ కాలేజీ వార్షికోత్సవం, స్నాతకోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్న సందర్భంగా ప్రసంగించారు. ప్రపంచంలో మంచి డాక్టర్లు, ఐటి రంగ నిపుణులు, మేధావులు భారతదేశం వారే ఎక్కువ మంది ఉన్నారు. అమెరికా, యూరప్, గల్ఫ్ దేశాల్లో నవంబర్ వన్ స్థానంలో ఉన్నారు. లండన్, ఇరాన్ ప్రధాన మంత్రులు కరోనా సమయంలో కన్నీళ్లు పెట్టారు. అమెరికా అధ్యక్షుడు సైతం దేవుడే కాపాడాలి అన్నారు. కానీ భారతదేశం కరోనాని సమర్థవంతంగా ఎదుర్కోవడమే కాకుండా ప్రపంచానికి వాక్సిన్ అందించిన దేశం మనది అని ఈటెల పేర్కొన్నారు. సాధారణంగా అమెరికాలాంటి దేశాలు పేదదేశాలను ఆదుకుంటాయి. కానీ కరోనా ప్రివెంటివ్ మెడిసిన్ ను అమెరికాకు అందించిన దేశం మనది. మన జీవన విధానం, మన ఆహారంలోనే వ్యాధినిరోధక శక్తి ఉంది. మన పోపులపెట్టే సర్వరోగ నివారిణి మనది పిజ్జా బర్గర్ కల్చర్ కాదు. సంస్కృతి సంప్రదాయాలు ఉన్న దేశం. అందుకే విశ్వగురు స్థానం ఉండేది మనకు అని అన్నారు. ప్రస్తుతం ప్రపంచ దేశాలు సైతం మన దేశాన్ని అనుసరిస్తున్నాయి. రాజకీయంగా,ఆర్థికంగా, మేదోసంపత్తిలో, మిలిటరీలో అమెరికా చైనా తర్వాత భారతదేశం మూడవ స్థానాన్ని సంతరించుకుంది. మూడవ పవర్ ఫుల్ దేశంగా ఖ్యాతికి ఎక్కింది. ప్రపంచంలో అతి ఎక్కువ మేధాశక్తితో కూడిన యువశక్తి కల దేశం భారతదేశం. చైనా కంటే కూడా భారత్ మేధాశక్తి గల యువశక్తి గల దేశం మనది అని చెప్పారు. యువత ఆకాశమే హద్దుగా పనిచేయాలి. నాట్ పాజిబుల్ అనేది మీ డిక్షనరీలో ఉండకూడదు. భారతదేశ దూసుకుపోతుందని చాలామంది కుట్రలు చేస్తున్నారు. మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత సుస్థిరమైన పరిపాలన అందుతుంది. ప్రపంచానికి మళ్ళీ భారతదేశం విశ్వగురు కాబోతుంది. డాక్టర్స్ గా చదవడం ఎంత ముఖ్యమో ప్రాక్టికల్ నాలెడ్జ్ అంత ముఖ్యం. మనిషి ఉన్నంత వరకు వైద్యం అవసరం. వైద్యో నారాయణో హరి అంటారు. వైద్యున్ని దేవుడితో పోలుస్తారు. డబ్బుల కోసం కాకుండా సేవ దృక్పథంతో పని చేయాలని డాక్టర్స్ కు ఈ సందర్భంగా ఈటల రాజేందర్ సూచించారు.

---

## నాపరాతి పరిశ్రమలు... మూత పడకుండా కాపాడుకుంటాం

- న్యాయమైన కోరికలను సీఎం దృష్టికి తీసుకెళ్తాను
- నాపరాతి పరిశ్రమల యాజమాన్యం దీక్షలు విరమింప జేసిన నంద్యాల ఎంపీ



**నంద్యాల, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** నంద్యాల జిల్లాలో నాపరాతి పరిశ్రమలు మూతపడకుండా అన్ని చర్యలు తీసుకుంటామని, మీ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని పోతామని, 10రోజులుగా బేతంచెర్ల మైనింగ్ కార్యాలయం ముందు చేస్తున్న దీక్షలు విరమించాలని నాపరాతి పరిశ్రమల యాజమాన్యంను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి, డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాత కోరగా మంగళవారం దీక్షలు విరమించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ నిర్వాహకం వల్లే నాపరాతి పరిశ్రమలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. జీవో నెంబర్ 42 మైనింగ్ యాక్ట్ కన్సిడరేషన్ ఫీజు వల్ల నంద్యాల జిల్లాలోని నాపరాతి పరిశ్రమలకు కష్టాలు వచ్చాయని, ఈ జీవో వల్ల కన్సిడరేషన్ ఫీజు మూడేళ్ళ తర్వాత మొత్తం చెల్లించే వరకు రాయల్టీలను ఆపడం వల్ల ముడిసరుకు లేక నాపరాతి పరిశ్రమలు మూతపడే అవకాశం ఉందన్నారు. గ్రానెట్, టైల్స్ నుంచి నాపరాతికి గట్టి పోటీ ఉందని, ఈ పరిస్థితిలో కన్సిడరేషన్ చార్జీలు వేయడం సరికాదని, జీవో నెంబర్ 42 ను రద్దు చేసి నాపరాతి పరిశ్రమలు ఆదుకోవాలని దీక్ష చేస్తున్న వారు ఎంపీ బైరెడ్డి శబరి దృష్టికి తెచ్చారు. 10రోజులుగా దీక్షలు చేస్తున్నా వారికీ భరోసా ఇవ్వడానికే మేము మీ దీక్షా శిబిరం వద్దకు వచ్చామని, మా ప్రభుత్వం అధికారంలో ఉన్నా మీ న్యాయమైన డిమాండ్స్ కు పరిష్కారం చూపేందుకు దైర్యం గా మీ ముందుకు వచ్చామని, ఎక్కడ అన్యాయం జరిగిన తాను వెళ్తుతానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి చెప్పడంతో ఒక్కసారిగా దీక్ష శిబిరంలో హర్షద్వానాలు మొగాయి. కొందరు ఆరోపిస్తున్నట్లు మా ముఖ్యమంత్రి చంద్రబాబు గాని, తాము గాని ఏ సీ గదుల్లో కూర్చోవడం లేదని రోడ్లపై తిరుగుతూ ప్రజల సమస్యలు పరిష్కారం చేసేందుకే కష్టపడుతున్నామని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. పార్టీలు, కుల మతాలకు అతీతంగా సమస్య ఉన్న చోటికే వెళ్లి వాటిని పరిష్కారం చేసేందుకు కృషి చేస్తున్నామని, మాపై నమ్మకం ఉంచి దీక్ష విరమించాలని ఎంపీ శబరి కోరడంతో నాపరాతి పరిశ్రమల యాజమాన్యం అంగీకారం చెప్పడంతో ఎంపీ శబరి నిమ్మరసం అందించి దీక్షలు విరమింపజేశారు.

---

## మత్తుకు బానిస అయితే... యువత జీవితం చిత్తు కాగితమే

### ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి




**లోకేశ్వరం, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశానుసారం మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. గంజాయి తదితర మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన అవసరమని ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి అన్నారు. మంగళవారం మండలంలోని పుష్పూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గంజాయి మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని భైంసా వర్కింగ్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడారు. విద్యార్థులు గంజాయి మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కావొద్దు అన్నారు. వాటికి ఆకర్షితులు అయి జీవితాలు నాశనం చేసుకోవొద్దు అని చెప్పారు. అంతే కాకుండా విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు.ఎటువంటి చెడు అలవాట్లు లేకుండా తమ తల్లీ తండ్రులు గురువులకు మంచి పేరు తీసుకు రావాలని తెలిపారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా విద్యార్థులతో తిరుగుతూ ర్యాలీ కల్పించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.అవగాహన కల్పించిన సాప పండరిని, భైంసా వర్కింగ్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్ర ప్రకాష్ గౌడ్,ఉపాధ్యాయులు రాజశేఖర్, నాగన్న, మధుకర్, సన్మానించారు కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో... ఇష్టా రాజ్యంగా వసూళ్లు

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఫిర్యాదు చేసిన స్వాములు



**అంబర్‌పేట, డిసెంబర్ 31 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ గురువాయురప్ప కృష్ణ మందిరంలో జరిగిన, జరుగుతున్న అవకతవకలపై అయ్యప్ప స్వాములు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మంగళవారం దేవాలయ పరిరక్షణ కమిటీ సభ్యులు ఎం.సతీష్ ముదిరాజ్, తవిటి వెంకటేష్ ముదిరాజ్, శివ కుమార్ గుప్తా, మురుగన్, అచ్చిని మహేష్ లు కేంద్ర మంత్రిని హైదరాబాద్ లో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. గురువాయురప్ప శ్రీకృష్ణ మందిరంలో జరుగుతున్న అవకతవకలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని, మందిరాన్ని ఎండోమెంట్ పరిధిలోకి తీసుకురావాలని వారు కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.ఈ దేవాలయంలో భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ట్రస్ట్ పూర్తిగా విఫలమైందని,దీనివల్ల భక్తులు అయ్యప్ప ఇబ్బందులు పడుతున్నరని వారు తెలిపారు. అదేవిధంగా దేవాలయ కమిటీ పూజల పేరుతో భక్తుల నుండి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నదని, దీనికి సంబంధించిన లెక్క పత్రాలు ఉండటం లేదని వారు ఆరోపించారు. సౌకర్యాలు, డబ్బుల వసూళ్లపై ఎవరైనా ప్రశ్నిస్తే ఇది కేరళకు చెందిన మందిరమని, మేము ఇష్టమొచ్చినట్లు చేసుకుంటామని కమిటీ వారు దురుసుగా మాట్లాడుతున్నారని తెలిపారు. అయ్యప్ప సీజన్ లో దేవాలయంలో నిర్వహించే పడికి పూజకు, మాల ధారణ, మాల విసర్జన, ఇరుముడిలు తదితర వాటికి ఈ దేవాలయం కమిటీ వారు స్వాముల వద్ద పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారని, కానీ స్వాములు ఉండటానికి వీలుగా దేవాలయంలో కనీస సౌకర్యాలు కల్పించడం లేదని వారు పేర్కొన్నారు. కనీసం స్వాములు ఇరుముడి కట్టుకునే సమయంలో దేవాలయానికి వచ్చే కుటుంబ సభ్యులు, బంధువులు కూర్చోవడానికి వీలుగా ఆవరణలో టెంట్ ఏర్పాటు చేయడం లేదని వారు ఆరోపించారు. ఈ మందిరం జమా లెక్కలకు సంబంధించి ఎలాంటి రికార్డులు ఉండడం, కమిటీ వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని స్వాములు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై గతంలో కూడా దేవాదాయ ధర్మాదాయ శాఖ అదనపు కమిషనర్ జ్యోతికి ఫిర్యాదు చేసినట్లు స్వాములు తెలిపారు. దీనిపై స్పందించిన కేంద్రమంత్రి కంచి కామకోటి పీఠం, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖకు లెటర్ లు రాసి దేవాలయంలో జరుగుతున్న అవకతవకలపై చర్యలు తీసుకోవాలని కోరుతానని అయ్యప్ప స్వాములకు హామీ ఇచ్చారు.

---

## కార్పొరేట్ ప్రయోజనాలను... ప్రజల ప్రయోజనాలని అబద్ధపు ప్రచారం


- కార్గో విమానాశ్రయం నిర్మాణం విరమించు కోవాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

**శ్రీకాకుళం, డిసెంబరు 31 (నిఘా న్యూస్):** కార్గో విమానాశ్రయం వద్దు అంటున్న రైతుల నిరసనలను పోరాటాలను పాలకులు గుర్తించి తక్షణమే విమానాశ్రయ నిర్మాణం విరమించుకోవాలని రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. మంగళవారం హరిపురంలో జరిగిన సమావేశంలో పౌర హక్కుల సంఘం దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం, ప్రగత శీల కార్మిక సంఘం, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్,అమరుల బంధుమిత్రుల సంఘ, రైతంగ సంఘాలు ప్రజాస్వానిక వాదులు బుద్ధి జీవులు పాల్గొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పత్తిరి దానేష్ అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజుల నుండి ఎయిర్పోర్ట్ మాకొద్దు మేము పండించే పంటకు గిట్టుబాటు ధర కల్పించండి వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు కావాలని అంటూ రైతుల నిరసనలను ప్రభుత్వాలు పరిగణలో తీసుకోవాలని కోరారు. కొద్దిమంది ప్రయోజనాలకే రైతుల భూముల అప్పజెప్పటం సరికాదని అంటూ అభివృద్ధి అని చెబుతున్న పాలకుల వద్ద ఏమి నమూనా ఉన్నది ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఉన్నదని అన్నారు. కార్పొరేట్ ప్రయోజనాలను ప్రజల ప్రయోజనాలు అని అబద్ధపు ప్రచారం చేయటం సరికాదని అభిప్రాయపడ్డారు. టీచర్స్ డెమొక్రటిక్ ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు కోత ధర్మారావు మాట్లాడుతూ విశాఖ నుండి ఇచ్చాపురం వరకు సముద్ర తీర ప్రాంతంలో నూతన కారిడార్ ఏర్పడుతుందని,ఆ క్రమంలో విధ్వంసకర పరిశ్రమలు వస్తాయని దాని మూలంగా ప్రజలు జీవితాలు విధ్వంసం అవుతాయని అభిప్రాయపడ్డారు.అభివృద్ధి పేరుతో ప్రజల భూములను కార్పోరేట్లకు పెట్టుబడిదారులకు అమ్మటానికి ప్రభుత్వాలు పూలుకున్నాయని, అందులో భాగమే ఈ కార్గో ఎయిర్పోర్ట్ నిర్మాణం అని అన్నారు. ప్రభుత్వం తక్షణమే నిర్మాణం నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం జిల్లా నాయకులు సాలన వీరాస్వామి మాట్లాడుతూ ఏళ్ల తరబడి వారసత్వంగా వస్తున్న మా జీడి తోటలను ఎట్టి పరిస్థితుల్లోనూ భూములు ఇవ్వమని,రైతుల డిమాండ్ ను పాలకులు అర్థం చేసుకోవాలని కోరారు. ప్రగతిశీల కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పచ్చ



దుర్యోధన మాట్లాడుతూ ప్రజల కేంద్రంగా అభివృద్ధి ఉండాలని కొద్దిమంది కార్పోరేట్లకే వాళ్ల ఆస్తులు పెంపకానికి రైతుల భూముల తీసుకొని అప్పజెపటం అంటే పాలకులు ఎవరివైపో ప్రజల ఆలోచించాలని కోరారు. అలాగే రైతుల డిమాండ్ ను పాలకులు అర్థం చేసుకొని ప్రజల వైపు నిలబడాలని డిమాండ్ చేశారు.

ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాల బాధ్యులు పూర్ణచందర్రావు సోమనాథం రామారావు రామ నాయుడు తెప్పల ఢిల్లీ రావు పోతనపల్లి వైకుంఠం లక్ష్మణ్ కృష్ణ లక్ష్మణ్ దుర్యోధన గంగయ్య దుర్యోధన మాస్టారు ఆనందు మోహన్ రావు నారాయణమూర్తి జోగారా మాస్టారు గీత సుమారు 50 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. రౌండ్ టేబుల్ సమావేశం లో ప్రజాసంఘాల నాయకత్వంలో భవిష్యత్తు ప్రోగ్రాం కోసం చర్చిస్తూ త్వరలో ఎయిర్పోర్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాట ప్రణాళిక తయారు చేసుకొని ప్రజలను రైతులను కలుపుకొని చట్టబద్ధ పోరాటాలకు సన్నద్ధం అవుదామని రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయించడం జరిగింది.






Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com